జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 24 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 259 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:21 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది

**అభిప్రాయాలకు, ఫలితాలకు పొంతనేలేదు**

**ప్రశాంత్‌కిశోర్ సంచలన ఆరోపణలు**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. ప్రజలకు తెలియని పార్టీలకు మిగతా1 2లో..

## చండీగఢ్ బిల్లుపై వ్యతిరేకత

**తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలు**

**ఎలాంటి బిల్లు ప్రవేశపెట్టడం లేదు**

**తుది నిర్ణయం తీసుకోలేదన్న కేంద్రం**

పంజాబ్, హరియాణా సంయుక్త రాజధాని చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చే రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లుపై పంజాబ్‌లో వ్యతిరేకత వస్తోంది. మిగతా 2లో..

## ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఉపేక్షించం

- ఐక్యత, సహకారం, మానవత్వం అందించాలి
- ఉగ్రవాదంపై సమన్వయంతో ముందుకు..
- ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదు
- జీ20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోడీ
- ఎంపిక మాత్రమే కాదు.. అవసరం
- భద్రతా మండలి సంస్కరణలపై ప్రధాని మోడీ
- ప్రపంచ నేతలతో భారత ప్రధాని మోదీ భేటీ



ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఒక ఎంపిక కాదని అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన భారత్‌-బ్రెజిల్‌-దక్షిణాఫ్రికా- నేతల శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచం విచ్ఛిన్నమై విభజనలతో కనిపిస్తున్న ఈ సమయంలో ఐక్యత, సహకారం, మానవత్వం అనే సందేశాన్ని సదస్సు అందించగలదని మోదీ చెప్పారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా-డ-సిల్వాలకు ఈ సమావేశంలో పలు ప్రతిపాదనలు చేశారు. భారత్‌-బ్రెజిల్‌-దక్షిణాఫ్రికా దేశాల మధ్య భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడానికి మిగతా 12లో..



# 2047 నాటికి భారత్‌కు అగ్రస్థానం

## నూతన ఆవిష్కరణల కేంద్రంగా భారత్

- ఆవిధంగా ప్రధాని నరేంద్రమోదీ మార్చారు
- సుస్థిర అభివృద్ధి, శాంతికి నిలయంగా మారింది
- విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు
- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ వెల్లడి
- మానవ రూపంలో అవతరించిన దేవుడు
- సత్యసాయిని కొనియాడిన సిఎం చంద్రబాబు
- ప్రభుత్వాలతో పోటీపడి సత్యసాయి సేవ చేశారు
- సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి
- ఘనంగా సత్యసాయి శత జయంతి వేడుకలు
- హాజరైన ఉపరాష్ట్రపతి, సీఎం రేవంత్ రెడ్డి

పుట్టపర్తి సత్యసాయి బాబా జయంత్యుత్సవాలకు హాజరైన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ బాబా చేసినటువంటి సేవా కార్యక్రమాలను కొనియాడారు. భారత్ శక్తిమంతమైన దేశంగా ఎదుగుతుందని 20 ఏళ్ల క్రితం ఎవరైనా ఊహించారా? అని ఉపరాష్ట్రపతి అందరినీ ప్రశ్నించారు. కానీ ప్రస్తుతం ప్రపంచ సమస్యలకు పరిష్కార మార్గాలను చూపే దిక్సూచిగా భారత్



మిగతా 2లో..

అవతరించిందని ఆయన పేర్కొన్నారు. భారత్‌ను నూతన ఆవిష్కరణల కేంద్రంగా ప్రధాని నరేంద్రమోదీ మార్చారని అభినందించారు. అదే విధంగా సుస్థిర అభివృద్ధి, శాంతికి నిలయంగా భారత్ నిలుస్తోందని తెలిపారు. మోదీ నాయకత్వంలో విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులొచ్చాయని గుర్తు చేశారు. ఉన్నత విద్యా వ్యవస్థలో భారత్‌ను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలున్నాయని ప్రశంసించారు. సత్యసాయి సందేశాలకు ప్రచారకర్తలుగా విద్యార్థులు మారబోతున్నారని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పరిశోధనలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని వివరించారు. విపత్కర పరిస్థితుల్లో కొవిడ్ వ్యాక్సిన్ రూపొందించాలని మిగతా 12లో..



## పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేస్తా

- వివాదాల పరిష్కారంలో మధ్యవర్తిత్వం గేమ్ ఛేంజర్
- మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించదానికి ప్రయత్నిస్తా
- జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు
- తదుపరి సీజేగా నేడు బాధ్యతల స్వీకరణ

తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని కోర్టులలో పెండింగ్‌లో ఉన్న 5 కోట్లకు పైగా కేసుల పరిష్కారం, మిగతా 12లో..



## ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారాలి

- సమ్మిట్‌కు ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పరిశీలనలో రేవంత్ రెడ్డి
- డిసెంబర్ 8, 9లలో తెలంగాణ రైజింగ్ సమ్మిట్
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బందులు రావొద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల అంబాసిడర్లు కూడా పాల్గొనే అవకాశం ఉందని, ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను రేవంత్ రెడ్డి పరిశీలించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ మిగతా 12లో..

## రాష్ట్రానికి తొలి సైనిక్ స్కూల్ మంజూరు

స్థలాన్ని పరిశీలించిన నిపుణుల కమిటీ
నేడు సిఎం రేవంత్‌రెడ్డి భూమిపూజ

తెలంగాణ రాష్ట్రానికి తొలి సైనిక్ స్కూల్ మంజూరు వచ్చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం అయిన వికారాబాద్ జిల్లాలో కొడంగల్ పరిధిలోని దుద్యాల మండలం హకీంపేటలోని ఎడ్యుకేషన్ హబ్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ పరిధిలోని సైనిక్ స్కూల్ సొసైటీ నిర్ణయం తీసుకుంది. నవంబర్ 21న నిపుణుల కమిటీ ఇక్కడ స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించి ఇంకా అధికారికంగా ప్రకటన వెలువడలేదు. అయితే విద్యాశాఖ మిగతా 12లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఉత్కంఠ

- సమయం కోరుతున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు
- మరింత గడువు కావాలని కోరిన దానం
- దానం, కడియంలకు స్పీకర్ మూడోసారి నోటీసులు

కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తనకు స్పీకర్ పంపిన అనర్హత నోటీసులపై స్పందించేందుకు మిగతా 12లో..

## టిమ్స్‌పై సర్కారుది నేరపూరిత నిర్లక్ష్యం

**మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు**

సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్యసేవలు అక్టోబర్ 23న ప్రారంభమవుతాయని ప్రకటించిన సీఎం రేవంత్ నిన్నటితో నెల దాటినా పట్టించుకోవడంలేదెందుకు? ఇప్పటికైనా ప్రారంభిస్తారా? ఎప్పటిలాగే దాటేసి మరో తేదీ ప్రకటిస్తారా? కోతల మిగతా 12లో..

## మంత్రుల వాట్సాప్ గ్రూపుపై హ్యాకర్ల పంజా

- ఎస్బీఐ కేవైసీ పేరుతో మోసాలకు తెర
- ఏపీకే ఫైల్స్ తో వ్యక్తిగత వివరాల చోరీ

**తెలంగాణ వ్యాప్తంగా సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోయారు. ఈ సారి తెలంగాణ మంత్రులు, మీడియా వారి అధికారిక వాట్సాప్ గ్రూప్ లను టార్గెట్ చేసుకుని హ్యాక్ చేశారు.దీంతో ఆదివారం ఉదయం నుంచి హైదరాబాద్ సైబర్ పోలీసులకు బాధితులు క్యూలు కట్టారు. వాట్సాప్ ల నుంచి డబ్బుల్ని పంపాలని వారి కాంటాక్ట్ లిస్ట్ లో ఉన్న నంబర్లకు మెస్సెజ్ లు, ఫోన్ పే స్కానర్లను పంపిస్తు మోసాలకు పాల్పడుతున్నారు.దీనిపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ పోలీసులు ప్రజలకు కీలక సూచనలు చేశారు.**

తెలంగాణలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. ఈసారి ఏకంగా రాష్ట్ర మంత్రులనే లక్ష్యంగా చేసుకుని వారి వాట్సాప్ మీడియా గ్రూపులను హ్యాక్ చేశారు. ఎస్బీఐ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కేవైసీ అప్‌డేట్ పేరుతో సాగుతున్న ఈ మోసం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు.హ్యాకర్లు అత్యంత పకడ్బందీగా ఈ దాడికి పాల్పడ్డారు. మిగతా 2లో..



# సంపాదకీయం

## హింస సరికాదు

కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్ధతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి. అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అందుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరిజనులతో నామమాత్రంగా కూడా చర్చించకుండానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాటవేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించుకోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందుపాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితులను సృష్టించారు. నిజంగానే ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి. ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోసమని, ఆయన కోసం డెడ్‌లైన్ కూడా పెట్టారని, ఆ గడువులోపలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్‌కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్లకు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్‌కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి ఇటువంటి అప్రజాస్వామిక, హింసాత్మక విధానాలను ఎవరు అవలంబించినా ఖండించాల్సిందే. ఇకపోతే మరో నక్సల్ నాయకుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరినీ తక్షణం న్యాయస్థానాల ముందు హాజరుపర్చాలి. ఇకపోతే రెండు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా జరుగుతున్న మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు, అరెస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఎపిలో నక్సల్స్‌ఉన్న జాడలేదు. అందుకే ఈ ఎన్‌కౌంటర్లపై సహజంగానే అనుమానాలు రవాడం సహజం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన పోలీసు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య రాజక్కతో సహా ఆరుగురు మరణించారు. ఈ సంఘటన రేపిన కలకలం చల్లారకముందే, 24 గంటలలోపే బుధవారం ఉదయం దాదాపు అదే ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో ఏడుగురు మావో యిస్టులు ప్రాణాలు నేలకొరిగారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయుధాలతో సహా బేషరతుగా లొంగిపోవడం తప్ప మరో మార్గంలేదని సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పదేపదే ప్రకటించారు. ఆ హెచ్చరికల నేపథ్యంలోనే ఇవన్నీ సాగుతున్నాయని భావించాల్సిందే. ఆపరేషన్ కగార్ చేపట్టినతరువాత అంతా అయిపోయిందనుకుంటే పొరపాటు. అక్కడ నివసిస్తున్న గిరిజనుల సమస్యలు పరిష్కరించకుండా ముందుకు సాగితే పరిస్థితుల్లో మార్పు రాదని ప్రభుత్వాలు గుర్తించాలి.

# 2047 నాటికి భారత్‌కు అగ్రస్థానం



మొదటిపేజీ తరువాయి..

శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు స్పష్టం చేశారు. అనంతరం ప్రధాని ఇచ్చిన ప్రోత్సాహంతో శాస్త్రవేత్తలు కొవిడ్ వ్యాక్సిన్‌ను రూపొందించారని వెల్లడించారు. దాంతో దేశ ప్రజలంతా కొవిడ్ వ్యాక్సిన్ ఉచితంగా పొందారని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. జీవితంలో ప్రతిరోజూ చాలా కీలకమని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అందరికీ హితవు పలికారు. సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం నాకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. మానవ జీవితాలు యాంత్రికంగా, ఆధ్యాత్మికంగా సాగుతున్నాయని తెలిపారు. విద్యాసంస్థ ద్వారా క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం నేర్పుతున్నారని సిబ్బందిని కొనియాడారు. సత్యసాయి ఆశీస్సులతో 2047 నాటికి భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ఆశిస్తున్నానని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పే కేంద్రంగా విద్యాసంస్థ విలసిల్లుతోందన్న ఉపరాష్ట్రపతి, నవంబర్ 22వ తేదీకి ఉన్న విశిష్టత గురించి సీఎం చెప్పగానే వస్తానని చెప్పానని వివరించారు. ఇప్పటికే దేశంలో ముగ్గురు ప్రముఖులు పుట్టపర్తి సందర్శించారని ఆయన గుర్తు చేశారు. సీఎం సమాజ సేవ కోసం సత్యసాయిబాబా నాయకులను తయారు చేశారని ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. విద్యార్థులను రాజకీయాల్లోకి లోకేశ్ ఆహ్వానించగానే అందరూ స్వాగతించారని ఆయన అన్నారు. విద్యార్థులు దేశ నాయకులుగా ఎదుగుతారనేందుకు ఇదే నిదర్శనమని ఉపరాష్ట్రపతి వివరించారు. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న అధ్యాపకులను అభినందిస్తున్నానని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యాసంస్థలనేవి కేవలం జ్ఞానం, నైపుణ్యమే కాదు వ్యక్తిత్వం నేర్పిస్తుందని ఉపరాష్ట్రపతి భావించారు. విద్యాసంస్థలో పరిశోధనశాల, ప్లానెటోరియం, క్రీడా సౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. 21వ శతాబ్దం, భవిష్యత్తు భారత్ సొంతమని సీఎం చంద్రబాబు అన్నారు. సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొన్న సీఎం సమీప భవిష్యత్తులో భారతీయులను ఎవరూ ఓడించలేరని పేర్కొన్నారు. సరైన సమయంలో దేశానికి సరైన నాయకుడిగా ప్రధాని మోదీ ఉన్నారని చంద్రబాబు కొనియ్డాడారు. భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి ఎగబాకిందని ఆనందం వ్యక్తం చేశారు. 2047 నాటికి భారత్ అగ్రస్థానంలో నిలుస్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వ కేంద్ర నిలయంగా సత్యసాయి వర్సిటీ నిలుస్తోందని సీఎం చంద్రబాబు కొనియాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందిస్తున్నానని సీఎం అన్నారు. సత్యసాయి వర్సిటీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని అభిప్రాయపడ్డారు. ప్రత్యేక ఉద్దేశంతో సత్యసాయిబాబా భూమిపైకి వచ్చారని సీఎం వివరించారు. సత్యసాయి భగవాన్ సాయి సిద్ధాంతం వ్యాప్తి చేశారని గుర్తు చేశారు. అందరిలో క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం కలిగి ఉండాలని సీఎం చెప్పారు. భారత్ వేల ఏళ్లుగా ఆధ్యాత్మిక భావనలతో నిర్విఘ్నంగా వర్ధిల్లుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. వసుధైక కుటుంబకం ప్రపంచమంతా ఒకే కుటుంబం అనేది మన సంస్కృతిలో ఇమిడి ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. సత్యసాయి విద్యాసంస్థ నైతికత, విలువలతో కూడి ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆధ్యాత్మికత, సేవాభావాన్ని విద్యాసంస్థ నేర్పిస్తుందన్నారు. అందరినీ ప్రేమించాలి, సేవ చేయాలి అనేది భగవాన్ సాయి సిద్ధాంతమని వివరించారు. సత్యసాయి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు సూత్రాలు చెప్పారని సీఎం గుర్తు చేశారు. సత్యసాయి సిద్ధాంతాలతో విద్యార్థులు స్ఫూర్తి పొందుతున్నారని భావించారు. శ్రీ సత్యసాయి బాబా మానవ రూపంలో అవతరించిన దైవమని, ఆయన తన సామాజిక సేవ, ఆధ్యాత్మిక భావనలు, అహింసా మార్గంతో కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. "అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి.. ఎల్లప్పుడూ సాయపడు, ఎవరినీ నొప్పించకు" అనే బాబా బోధనలు విశ్వవ్యాప్తమని ఆయన అన్నారు. "ఒక గొప్ప సంకల్పంతో 1926 నవంబర్ 23న సత్యసాయి బాబా ఈ పుణ్యభూమిలో అవతరించారు. తన 86 ఏళ్ల జీవితాన్ని ఇక్కడే గడిపి, భగవాన్ సాయి తత్వాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని పంచి, సరైన మార్గాన్ని చూపించారు" అని స్మరించుకున్నారు. కేవలం 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవిక ఆలోచనలున్న వ్యక్తిగా బాబా ఉండేవారని తెలిపారు. 14 ఏళ్ల వయసులో, 1940 మే 23న, తన అసలు పేరు సత్యనారాయణ రాజును త్యజించి, తనను తాను 'సత్యసాయి'గా ప్రకటించుకున్నారని వివరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారని, కానీ సత్యసాయి ఈ పవిత్ర భూమిని ఎంచుకున్నారని అన్నారు. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిని ఆధ్యాత్మిక, దైవిక కేంద్రంగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో సత్యసాయి బాబా ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 1960లో సత్యసాయి సంస్థల స్థాపనతో ఆయన సేవలు విస్తృత రూపాన్ని సంతరించుకున్నాయని గుర్తుచేశారు. విశ్వశాంతి, విశ్వమానవ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని బాబా ఆకాంక్షించారని, అందుకే దేశవిదేశాల నుంచి ఎందరో సంపన్నులు, ప్రముఖులు స్వచ్ఛందంగా పుట్టపర్తికి వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారని తెలిపారు. ఎక్కడా దొరకని ప్రశాంతతను వారు ఇక్కడ పొందారని చెప్పారు.

సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి ఈ ప్రదేశమంతా నిండి ఉందని చంద్రబాబు అన్నారు. ప్రశాంతి నిలయాన్ని ఒక 'ఎనర్జీ సెంటర్' (శక్తి కేంద్రం)గా అభివర్ణించారు. సరిగ్గా 75 ఏళ్ల క్రితం ఇదే రోజున నిర్మించిన ప్రశాంతి నిలయం, ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా, భక్తుల కష్టనష్టాలకు పరిష్కార వేదికగా నిలిచిందని కొనియాడారు. 'మానవ సేవే మాధవ సేవ' అని విశ్వసించిన బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా తన సేవలను మరింత విస్తరించారని తెలిపారు. వైద్యం, విద్య, తాగునీరు, మానసిక సంతృప్తి వరకు ప్రతీదాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలను వివరిస్తూ... 102 సత్యసాయి పాఠశాలల్లో 60,000 మంది విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల ద్వారా ప్రతిరోజూ 3,000 మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 1,600 గ్రామాల్లో రూ. 550 కోట్ల వ్యయంతో 30 లక్షల మందికి



పైగా ప్రజల దాహార్తిని తీర్చారని, చెన్నై తాగునీటి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ. 250 కోట్లు ఖర్చు చేశారని వివరించారు.

నేడు సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2,000 కేంద్రాలతో విస్తరించిందని, సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ప్రపంచవ్యాప్తంగా 10 జోన్లలో సాయి తత్వాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సత్యసాయి సంస్థల్లో 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉండటం గర్వకారణమని అన్నారు. సత్యసాయి సేవలను ప్రపంచానికి చాటిచెప్పేందుకే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా అధికారికంగా శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు. ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

## బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది

మొదటిపేజీ తరువాయి..

కూడా లక్షల ఓట్లు రావడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో తమ బృందం సేకరించిన అభిప్రాయాలకు, వెలువడిన ఫలితాలకు పొంతనేలేదన్నారు. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ మేర వ్యాఖ్యానించారు. అయితే దీన్ని నిరూపించేందుకు మాత్రం తన వద్ద ఆధారాలు లేవని పేర్కొన్నారు. ఎప్పటికైనా ఆధారాలు బయటకు వస్తాయని పీకే చెప్పుకొచ్చారు. బిహార్ లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. నవంబర్ 6,11 తేదీల్లో అధికారులు ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు. అయితే అందులో ప్రశాంత్‌కిశోర్ పార్టీ (జన్‌సురాజ్) ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది. ఎన్నికల ఫలితాలు తనను ఎంతో బాధపెట్టాయని ప్రశాంత్ కిశోర్ అన్నారు. అయితే ఎక్కడో ఏదో తప్పు జరిగిందని ఆయన భావిస్తున్నానని చెప్పారు. ఈవీఎంలను మార్చారని ఆరోపించాలంటూ తనను కొందరు కోరుతున్నారని, అయితే ఓటమి పాలైన తర్వాత ప్రతీ అభ్యర్థి చేసే ఆరోపణలు ఇవేనని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల్లో చాలా విషయాలు సరిపోవడం లేదని వ్యాఖ్యానించారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో తన రాజకీయ జీవితం ముగిసిందంటూ వస్తున్న వార్తలను ప్రశాంత్ కిశోర్ ఖండించారు. వచ్చే ఐదేళ్లు బిహార్‌లోనే ఉంటానని, ప్రజల్లోకి వెళతానని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత రాష్ట్రంలోని మహిళలకు అధికార ఎన్‌డీఏ కూటమి రూ.10 వేలు అందజేయడంపై ఆయన విమర్శలు గుప్పించారు. బిహార్ 243 అసెంబ్లీ సీట్లకుగాను ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ 238 సీట్లకు పోటీ పడింది. అయితే ఒక్క నియోజకవర్గంలో కూడా విజయం సాధించలేదు. కేవలం 2 నుంచి 3 శాతం ఓట్లను మాత్రమే సాధించింది. ఆయన పార్టీ అభ్యర్థులలో ఎక్కువ మంది డిపాజిట్లు కూడా గల్లంతు అయ్యాయి.

అంతకుముందు ఓటమికి 100 శాతం తానే బాధ్యత తీసుకుంటానని ఇటీవల ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. తప్పిదాలను సరిదిద్దుకుని తిరిగి మరింత బలంగా వస్తామని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదని చెప్పారు. ఈ క్రమంలోనే ఒకరోజు మౌనవ్రతం కూడా చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఆ ప్రకటన ప్రకారం భితిహర్వా గాంధీ ఆశ్రమంలో మౌనవ్రతాన్ని చేపట్టారు. అది ఒకరోజు మొత్తం కొనసాగుతుందని ఆయన పార్టీ తెలిపింది. ఇక, ఇటీవల ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ అధికార కూటమిపై ప్రశాంత్ తీవ్ర విమర్శలు చేశారు. ఓట్లు పొందకపోవడం నేరం కాదని, అయితే అవినీతి, విభజన రాజకీయాలు మాత్రం తాను చేయలేదని అధికార పక్షాన్ని ఉద్దేశిస్తూ విమర్శించారు. మరోవైపు ప్రశాంత్‌కిశోర్ తన పార్టీకి సంబంధించి సంచలన ప్రకటన చేశారు. రాబోయే ఐదేళ్లతో తాను సంపాదించే మొత్తంలో 90 శాతం పార్టీ కోసం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. జన్ సురాజ్ పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు గత 20 ఏళ్లలో తాను సంపాదించిన అన్ని స్థిర, చరాస్తులను విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. బిహార్ ఎన్నికల్లో దాదాపు 150 సీట్లు వస్తాయని ఆశించారు.

## చండీగఢ్ బిల్లుపై వ్యతిరేకత

మొదటిపేజీ తరువాయి..

ఈ బిల్లు ఆమోదం పొందితే చండీగఢ్ ఆర్టికల్ 240 పరిధిలోకి వస్తుంది. ప్రస్తుతం పంజాబ్ గవర్నర్ చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా కొనసాగుతున్నారు. ఒకవేళ బిల్లు ఆమోదం పొందితే రాష్ట్రపతికి చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారం ఉంటుంది. దీంతో పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్, అకాలీదళ్ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు పార్లమెంట్ సమావేశాల్లో చండీగఢ్‌పై ఎలాంటి బిల్లు ప్రవేశపెట్టడం లేదని కేంద్రం స్పందించింది. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని పంజాబ్ సీఎం, ఆప్ నేత భగవంత్ మాన్ ఆరోపించారు. చండీగఢ్ గతంలో పం జాబ్‌లోని భాగమని, ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా పంజాబ్‌తో విడదీయరాని భాగమేనని పేర్కొన్నారు. ఆమ్‌ఆద్మీపార్టీ అగ్రనేత అరవింద్ కేజ్రీవాల్ కూడా పంజాబ్ గుర్తింపుపై కేంద్రం దాడి చేస్తోందని అభివర్ణించారు. చండీగఢ్ పంజాబ్‌కు చెందినదేనని దానిని లాక్కోవడానికి చేసే ప్రయత్నాలకు తీవ్ర ప్రతికూల పరిణామాలు ఉంటాయని పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ పేర్కొన్నారు. అకాలీదళ్ నేత సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ కూడా దీనిని పంజాబ్ వ్యతిరేక బిల్లుగా అభివర్ణించారు. మరోవైపు చండీగఢ్ అంశంలో పంజాబ్ బీజేపీ ఇప్పటికే స్పష్టతనిచ్చింది. చండీగఢ్ విషయంలో తలెత్తిన గందరగోళం కేంద్రంతో చర్చించి పరిష్కరిస్తామని పేర్కొంది. ఇదిలా ఉండగా, పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చండీగఢ్ పరిపాలనకు సంబంధించి ఎలాంటి బిల్లును ప్రవేశపెట్టే ఉద్దేశం కేంద్రానికి లేదని హోంమంత్రిత్వశాఖ స్పష్టం చేసింది.

## మంత్రుల వాట్సాప్ గ్రూపుపై హ్యాకర్ల పంజా

మొదటిపేజీ తరువాయి..

ముందుగా మంత్రులు, వారి మీడియా సిబ్బంది ఉన్న వాట్సాప్ గ్రూపుల్లోకి వివిధ మార్గాల్లో చొరబడ్డారు. ఆ తర్వాత గ్రూప్ పేరు, డీపీ (డిస్‌ప్లే పిక్చర్)లను ఎస్బీఐ బ్యాంకు అధికారిక లోగో, పేరుతో మార్చేశారు. దీంతో గ్రూపులోని సభ్యులు దాన్ని నిజమైన సందేశంగా భ్రమపడేలా చేశారు. అనంతరం, "మీ ఎస్బీఐ ఖాతాకు ఆధార్ నంబర్ అప్‌డేట్ కాలేదు. ఈ-కేవైసీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయకపోతే ఈ రాత్రికి మీ ఖాతా శాశ్వతంగా బ్లాక్ అవుతుంది" అంటూ గ్రూపులో నకిలీ సందేశాలు పంపించారు. ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవడానికి అంటూ ఓ ఏపీకే (%ఖ్రాఖ%) ఫైల్ లింక్‌ను కూడా షేర్ చేశారు. ఈ ఏపీకే ఫైల్ అత్యంత ప్రమాదకరమైన మాల్‌వేర్ అని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పొరపాటున ఎవరైనా ఈ లింక్‌ను క్లిక్ చేసి, ఆ ఫైల్‌ను తమ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేస్తే వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, లాగిన్ పాస్‌వర్డ్‌లు మొత్తం హ్యాకర్ల చేతికి చిక్కుతాయి. తద్వారా బ్యాంకు ఖాతాలను పూర్తిగా ఖాళీ చేసే ప్రమాదం పొంచి ఉంది.

ఈ ఘటనపై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీలక సూచనలు జారీ చేశారు. ఎస్బీఐ లేదా మరే ఇతర బ్యాంకు పేరుతో వచ్చే ఏపీకే ఫైల్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయవద్దని స్పష్టం చేశారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే లింక్‌లను క్లిక్ చేయరాదని సూచించారు. ఒకవేళ పొరపాటున ఎవరైనా ఇలాంటి ఫైల్స్‌ను ఓపెన్ చేసి ఉంటే, ఆందోళనతో తమ బ్యాంకు ఖాతా బ్యాలెన్స్ చెక్ చేయకుండా, వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా 15531కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## స్పదించిన రహదారి భవనముల అధికారులు



**మావాలా నవంబర్ 23 (ప్రజ్యాజ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా మావాలా నుండి బస్టాండ్ వరకు గల జాతీయ రహదారిపై ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు తరచూ ప్రమాదాలు జరిగే ఈ రహదారిపై ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న వైనం ప్రజల ద్వారా ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి రావడంతో అధికారులు స్పందించి హుటా హుటిన పనులను ప్రారంభించారు, ప్రజలు చుట్టూ పక్కన కాలోని వాసులు అధికారుల పని తిరును అభినదించారు.

## ఉమ్మడి జిల్లా అభివృద్ధికి పాటుబడిన నారాయణ సారూ..

### మంచిర్యాలలో నారాయణ సార్ సంస్మరణ సభ



**మంచిర్యాల, 23, నవంబర్ (ప్రజాజ్యోతి) :** ఈమధ్య మృతి చెందిన రిటైర్డ్ లెక్చరర్ కె.నారాయణ సారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి విశేషంగా పాటుపడ్డారని వక్తలు కొనియాడారు. ఆదివారం మంచిర్యాల బాలుర హైస్కూల్లో జరిగిన నారాయణ సార్ సంస్మరణ సభలో వక్తలు పాల్గొని మాట్లడారు . ఈ సందర్భంగా నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. మంచిర్యాల బాలుర హైస్కూల్లో టీచరుగా, లక్షెట్టిపేట జూనియర్ కాలేజీ లెక్చరర్ గా ఎంతో మంది ఈ ప్రాంత వాసులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత నారాయణ సార్ కు దక్కుతుందన్నారు. ప్రగతిశీల భావాలు కలిగిన నారాయణ సారు తన శిష్యులలోనూ ప్రగతి శీల భావ జాల వ్యాప్తి కోసం కృషి చేశారని, ఆయన శిష్యులు ఎంతోమంది ప్రజా ఉద్యమాలలో కార్యకర్తలు, నాయకులుగా ఎదిగారని అన్నారు . ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 40 యేళ్ల క్రితమే వినియోగదారుల ఉద్యమానికి శ్రీకారం చుట్టిన మహనీయుడు ఆయన అని, పదవీ విరమణ అనంతరం హైకోర్టు లాయరుగా ప్రాక్టీసు చేస్తూ ఈ ప్రాంత ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఆదుకున్నాడని, ఉపాధ్యాయుల హక్కుల గురించి సమాజం గుర్తించని సమయాన ఆయన ఉపాధ్యాయ సంఘాలకు అంకురార్పణ చేసి ఎన్నో సంఘాల వ్యవస్థాపకుడిగా నిలిచారని, నారాయణ సారు యాదిలో రాబోయే రోజులలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు జడ్జి కనికరపు రాజన్న, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగురాజేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.వి ప్రతాప్, ఐఎఫ్టియు జాతీయ నాయకులు టి. శ్రీనివాస్, సామాజిక ఉద్యమకారులు రెడ్డిమల్ల ప్రకాశం, కనుకుంట్ల మల్లయ్య, కామిల్ల జయరావు, బాబన్న, నీరటి రాజన్న, అందె మంగ, శంకరయ్య, బ్రహ్మానందం కైలాసం, దెబ్బటి వెంకటేశ్వర్లు, నారాయణ సార్ కుటుంబ సభ్యులు శ్రీకాంత్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా అభివృద్ధికి పాటుబడిన నారాయణ సారూ..

మంచిర్యాలలో నారాయణ సార్ సంస్మరణ సభ

**మంచిర్యాల, 23, నవంబర్ (ప్రజాజ్యోతి) :** ఈమధ్య మృతి చెందిన రిటైర్డ్ లెక్చరర్ కె. నారాయణ సారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి విశేషంగా పాటుపడ్డారని వక్తలు కొనియాడారు. ఆదివారం మంచిర్యాల బాలుర హైస్కూల్లో జరిగిన నారాయణ సార్ సంస్మరణ సభలో వక్తలు పాల్గొని మాట్లడారు. ఈ సందర్భంగా నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. మంచిర్యాల బాలుర హైస్కూల్లో టీచరుగా, లక్షెట్టిపేట జూనియర్ కాలేజీ లెక్చరర్‌గా ఎంతో మంది ఈ ప్రాంత వాసులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత నారాయణ సార్‌కు దక్కుతుందన్నారు. ప్రగతిశీల భావాలు కలిగిన నారాయణ సారు తన శిష్యులలోనూ ప్రగతి శీల భావ జాల వ్యాప్తి కోసం కృషి చేశారని, ఆయన శిష్యులు ఎంతోమంది ప్రజా ఉద్యమాలలో కార్యకర్తలు, నాయకులుగా ఎదిగారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 40 యేళ్ల క్రితమే వినియోగదారుల ఉద్యమానికి శ్రీకారం చుట్టిన మహనీయుడు ఆయన అని, పదవీ విరమణ అనంతరం హైకోర్టు లాయరుగా ప్రాక్టీసు చేస్తూ ఈ ప్రాంత ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఆదుకున్నాడని, ఉపాధ్యాయుల హక్కుల గురించి సమాజం గుర్తించని సమయాన ఆయన ఉపాధ్యాయ సంఘాలకు అంకురార్పణ చేసి ఎన్నో సంఘాల వ్యవస్థాపకుడిగా నిలిచారని, నారాయణ సారు యాదిలో రాబోయే రోజులలో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు జడ్జి కనికరపు రాజన్న, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగురాజేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.వి.ప్రతాప్, ఐఎఫ్టియు జాతీయ నాయకులు టి.శ్రీనివాస్, సామాజిక ఉద్యమకారులు రెడ్డిమల్ల ప్రకాశం, కనుకుంట్ల మల్లయ్య, కామిల్ల జయరావు, బాబన్న, నీరటి రాజన్న, అందె మంగ, శంకరయ్య, బ్రహ్మానందం కైలాసం, దెబ్బటి వెంకటేశ్వర్లు, నారాయణ సార్ కుటుంబ సభ్యులు శ్రీకాంత్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రత్యేక అవగాహన

- రోడ్డు ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగే తారక మంత్రం
- డిఫెన్సివ్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు తగ్గుతాయి
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్పష్టికరణ




**నిర్మల్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో ఈరోజు రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచడం అత్యవసరమని భావించిన జిల్లా పోలీసులు, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశానుసారంగా జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, గ్రామాల్లో, రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారులకు డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను పాటించడం వలన మనల్ని మనం కాపాడుకోవడంతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించ వచ్చు అని పోలీసులు స్పష్టం చేశారు. అంతే కాకుండా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఒకవేళ అలా నడిపితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు రాంగ్ రూట్‌లో వస్తున్న వాహనాలను ముందుగానే గుర్తించాలన్నారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవ్ చేసే డ్రైవర్లను దూరం నుంచి గుర్తించి, వారితో సురక్షిత దూరం పాటించాలి అని తెలియ జేశారు. రోడ్డుపక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరచే అవకాశం ఉన్నందున వాటి నుండి దూరంగా ఉండాలన్నారు. అంతే కాకుండా ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందున్న వాహనం అకస్మికంగా బ్రేక్ వేస్తే ఢీకొనే ప్రమాదం ఉన్నందున తగినంత దూరం పాటించాలన్నారు.మద్యం సేవించి వాహనం నడిపితే ప్రాణాలకు ముప్పే కాకుండా, కఠిన చర్యలు తప్పవని, ఇలా చేసిన వారిపై కోర్టు ద్వారా చట్ట పరమైన శిక్షలు విధించి జరిమానాలు విధించ బడుతాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు, సిబ్బంది పాల్గొని ప్రజలకు డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను, డ్రంక్ అండ్ డ్రైవ్ గురించి అవగాహన కల్పించారు.

## ఖానాపూర్‌కే కలిసి వచ్చిన డిసిసి అధ్యక్ష పదవి

- గతంలో సుదీర్ఘకాలంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షునిగా రవీందర్ రావు
- ప్రస్తుతకొత్త అధ్యక్షులుగా బొజ్జు పటేల్



**ఖానాపూర్ నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గానికి కలిసి వస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి గతంలోనూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో డిసిసి అధ్యక్షుడిగా సుదీర్ఘకాలంగా పైడిపల్లి రవీందర్రావు పని చేయగా ప్రస్తుతం కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత నిర్మల్ జిల్లాకు డిసిసి అధ్యక్ష పదవి ప్రభుత్వం ఏర్పడ్డాక ఖానాపూర్ నియోజకవర్గానికి ప్రాతినిథం వహిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను తాజాగా అధ్యక్ష పదవి వరించడంతో తిరిగి ఖానాపూర్ నియోజకవర్గానికి పదవి రావడం పట్ల పలువురు గత జ్ఞాపకాలను నెమరేసుకుంటున్నారు కాగా అప్పటి ఉమ్మడి జిల్లాల నుండే నేడు నాలుగు జిల్లాలుగా ఏర్పడిన ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా వాసులు అత్రం సుగుణ కొత్త అసిఫాబాద్ కొమరం భీమ్ జిల్లాకు అధ్యక్షురాలుగా ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ నిర్మల్ జిల్లాకు అధ్యక్షులుగా ఇలా ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన వారే డీసీసీలు కావడం ఇదిలా ఉండగా బిజెపి పార్టీకి చెందిన ప్రస్తుత అదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని నిర్మల్ జిల్లాకు అధ్యక్షులుగాను గతంలో రితీష్ రాథోడ్ని ఎంపిక కావడం ప్రస్తుతం కొనసాగుతూ ఇది గతంలో స్వర్గీయ రాథోడ్ రమేష్ ఆయన సతీమణి సుమన్ రాథోడ్లు ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి ఎంపిక కావడం ఖానాపూర్ నియోజకవర్గం కోటాలోనే దక్కడం ఇలా ఖానాపూర్ నియోజకవర్గానికి డిసిసి కలిసి వస్తుందని పలువురు రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2000 సంవత్సరం నుంచి 2008 వరకు పైడిపల్లి రవీందర్రావు ఎక్కువ కాలం అధ్యక్షుడిగా పనిచేసి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ పదవి విఫలమై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులుగా ఎంపిక కావడం తో రవీందర్ పార్టీ డిసిసి పదవి రాజీనామా చేయడం వల్ల ఖాళీ అయింది అప్పటినుండి అటు ఇటు తిరిగి మళ్లీ ఖానాపూర్ పాత తాలూకా కప్పనపల్లి దిమ్మదుర్తికి చెందిన కూచాడ శ్రీ రావు అధ్యక్షులుగా మొన్నటి దాకా కొనసాగి న వ్యక్తి సైతం ఖానాపూర్ మండలంలోనె విద్యాభ్యాసం చేసి ఈ ఖానాపూర్ నియోజకవర్గం వర్గ వాసులు గానే పదవిలో కొనసాగారు ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సారధ్యంలో ఏఐసీసీ, టి పీసీసీల కసరత్తులో సైతం ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ నియోజకవర్గానికి జిల్లా అధ్యక్ష పదవి కలిసి రావడం గమనార్హం

జిల్లా అధ్యక్షులుగా బొజ్జు పటేల్ ఎమ్మెల్యే పట్టు సాధించేనా? ఖానాపూర్ నియోజకవర్గానికి తొలిసారిగా ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులు ఆదివాసిపోరు బిడ్డ వెడ్మ బొజ్జు పటేల్ జిల్లాలోని ఖానాపూర్ తో పాటు నిర్మల్ ముధోల్ నియోజకవర్గాల్లో అతిరథ మహారతులు కలదాంట్లో పట్టు సాధించే నా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు నిర్మల్ నియోజకవర్గంలో అత్యంత అనుభవ శాలులైన కేంద్ర, రాష్ట్ర శాఖ మంత్రులుగా పనిచేసిన సముద్రాల వేణుగోపాల చారి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో పాటు ఇదివరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ జిల్లాకు డిసిసి అధ్యక్షునిగా కొనసాగినకూచాడ శ్రీహరి రావు జిల్లా అధ్యక్ష పదవి ఆశించిన పత్తి రాజేశ్వర్ రెడ్డి నాతో పాటు పలువురు సీనియర్ నాయకులు ఉన్న ఈ నియోజక వర్గంలో బిజెపి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో బిజెపి నేతగా పనిచేస్తున్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఉండగా జిల్లాలోని మరో కీలక నియోజకవర్గంలో రామారావు పటేల్ బిజెపి శాసనసభ్యులు ఉండగా కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే మాజీ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు విట్టల్ రెడ్డి మరో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నచోట కొత్త అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జోపటేల్ ఏ మేరకు పట్టు సాధించి పార్టీ అభివృద్ధికి, పాటుపడుతూ రానున్న రోజుల్లో పార్టీ సమస్తగత పదవులు అయినా జిల్లాస్థాయి పూర్తి కార్యవర్గంతో పాటు మండల గ్రామాల, పట్టణాల అనుబంధ శాఖలైన ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, కార్యవర్గాలతోపాటు రానున్న పంచాయతీ ఎన్నికల్లో ఏ రకంగా పార్టీ అభ్యర్థుల కలుపుతూ ఐక్యత చాటనున్నారొనని చూస్తున్నారు అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడి గా మొదటి నుంచి పోరాట ఆదివాసి బిడ్డగా అనుభవించిన ఒడుదొడుగులలో ఆయన పాలన దక్షత ఎలా ఉంటుందోనని వెచి చూడాల్సిందేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ పరీక్ష





**నిర్మల్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని ఐదు పరీక్ష కేంద్రాలలో ఆదివారం ఉదయం 9:30 నుండి పగలు 12:30 వరకు జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షల్లో 1043 విద్యార్థులగాను 1017 విద్యార్థులు హాజరుకాగా 26 మంది విద్యార్థులు గైరాజరయ్యారు హాజరు శాతం 97.5 నమోదయింది.పరీక్ష నిర్వహణ కొరకు ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, సెంటర్ లెవెల్ అబ్జర్వర్లను ప్రత్యేకంగా నియమించారు. ప్రతి కేంద్రంలో పోలీసు బందోబస్తు తో పాటు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. జిల్లాలోని వివిధ పరీక్ష కేంద్రాలను నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముదారపు పరమేశ్వర్ సందర్శించారు.

## మస్కాపూర్ వాసికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా చెక్కు అందజేత



**ఖానాపూర్ నవంబర్ 23(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలం మస్కాపూర్ గ్రామానికి చెందిన గుమ్ముల నాగరాజు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 32 వేల 5 రూపాయల పాలసీ తీసుకోవడం జరిగింది. పాలసీ తీసుకున్న నాలుగు సంవత్సరాలకి అనారోగ్య కారణంతో మరణించారు దింతో నామిని అయన భార్య గుమ్ముల విజయకి 5లక్షల 94వెల రూపాయిలచెక్కును ఇడి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీమ్ సురేష్ డియం రవి సార్ సీనియర్ మేనేజర్ వినోద్ కుమార్ బ్రాంచ్ ఎంప్లాయ్ బెన్నెట్ ప్రమోద్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ బంటిపులి రాము, సాగర్ ,లోకిని రాము, దేవేందర్,అంకం శ్రీనివాస్ పడగల మల్లేష్ సుతారి రాజేందర్ సుధాకర్ అనూష గోపి,పెద్ది మల్లేష్ సార్ సేల్స్‌ఆఫీసర్స్ తోట రంగారెడ్డి, వెంకటరమణ భూమేష్ శంకర్ పాల్గొన్నారు.

## బ్లాక్ బోర్డ్ అందజేత




**బోథ్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు హోప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లాక్ బోర్డును విరాళంగా అందిం చారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు ముబీన్ మాట్లాడుతూ విద్యార్థులకు తమ యూత్ తరపున, సహాయ సహకారాలు అందిస్తామని,మరెన్నో సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ మతీన్, జాయింట్ సెక్రటరీ అబ్దుల్ ఇర్ఫాన్, ట్రెజరర్ గుఫ్రాన్,మ యూత్ సభ్యులు ,ఇమ్రాన్,అజార్,జమీర్ ప్రధానోపాధ్యాయుడు సచిన్ ఉపాధ్యాయులు అన్వర్ అలీ,మధుసూదన్,రమేష్ చందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయంలో సత్య సాయిబాబా శత జయంతి





**కొమరం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 23 ప్రజాజ్యోతి :** సత్య సాయి బాబా చూపిన సేవ, ధర్మ మార్గం ఎల్లవేళలా అనుసరణీ యం అని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదన పు కలెక్టర్ రెవెన్యూ దేవిడ్ అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి కార్యక్రమం సందర్భంగా చిత్ర పటానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మానవ సేవే పరమావదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ప్రేమ, ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్ జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ బరిలో (ఎంబీఏ) రాము



**జైపూర్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామాభివృద్ధి లక్ష్యంగా యువకుడు, (ఎంబీఏ) పట్టభద్రుడు రాము సర్పంచ్ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు,గ్రామ సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సీ జనరల్‌గా ఖరారు కావడంతో ప్రజాసేవకే ప్రాధాన్యం ఇస్తానంటూ రాము ప్రకటించారు.గ్రామంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం తన మొదటి కర్తవ్యమని రాము స్పష్టం చేశారు. విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ సమీపంలో ఉన్న గ్రామంగా ఉద్యోగ అవకాశాలు పెరగే అవకాశాలు ఉన్నా, స్థానికులకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని ఆయన పేర్కొన్నారు. తాను సర్పంచ్‌గా ఎన్నికైతే ప్లాంట్‌లో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు, శిక్షణ కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు తెప్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానన్నారు.గ్రామంలో త్రాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, వీధిదీపాలు వంటి ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. గ్రామ పెద్దలు, రైతులు, మహిళల సంఘాలతో తరచూ సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో రాము బరిలోకి దిగుతుండటంతో యువతలో ఉత్సాహం నెలకొంది. ప్రజా సమస్యలను అర్థం చేసుకుని పనిచేసే నాయకత్వం గ్రామానికి అవసరమని పలువురు గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.సర్పంచ్ ఎన్నికలకు ముందే రాము ప్రవేశంతో పెగడపల్లిలో రాజకీయ వేడి చెలరేగినట్టు కనిపిస్తోంది.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**జైపూర్ నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామంలో శనివారం పూజ కార్యక్రమాలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు, ఆకుల రమక్క ఇంటి వద్ద నుంచి చాకంటి రాజేష్ ఇంటి వరకు 25 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ నిర్మించనున్నారు. గ్రామంలోని దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఈ పనులు ఉపయోగపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోతుగంటి సుమన్, మాజీ ఎంపీపీ గోదారి లక్ష్మణ్, మల్లన్న యాదవ్, అంజగౌడ్, రంజినీకాంత్, పాడుగౌడ్, రామగౌడ్, తిరుపతి, పాశం పోషన్న యాదవ్, పాల్గొన్నారు.

## కోటపల్లిలో 400 బాటిళ్ల దేశీధారు పట్టివేత



**మంచిర్యాల, 23, నవంబర్ (ప్రజా జ్యోతి) :** రామగుండం పోలీస్ కమీ షనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రాజేం దర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిం చగా అక్రమంగా తరలిస్తున్న 400 బాటిళ్ల దేశీధారును పట్టుకున్నారు. ఈ మద్యం విలువ సుమారు 24 వేల వరకు ఉంటుందని ఎస్ ఐ రాజేందర్ తెలిపారు. ఈ కేసులో అమరాజీ గ్రామం సిరొంచ (మహారాష్ట్ర)కు చెందిన సంజీవ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు



**మంచిర్యాల, 23, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో దెబ్బేటి శంకర్, తగరం రాజ్ కుమార్‌ల అధ్యక్షతన తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు. మాట్లడారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త, నాయకులు కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యకర్తల సమావేశంలో మండల ప్రజలు పార్టీలో జాయిన్ అయ్యారు. వీరికి పార్టీ జిల్లా అధ్యక్షుడు మహేష్ వర్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## కలెక్టరేట్‌లో పుట్టపర్తి సత్యసాయి శత జయంతి వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 23, (ప్రజాజ్యోతి) :** ఆదివారం కలెక్టర్ సమావేశమందిరంలో పుట్టపర్తి సత్యసాయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో రత్నకళ్యాణి, సేవా సమితి సభ్యులు సత్యసాయి చిత్రపటానికి పూల మాలలు వేసి తమ భక్తిని చాటారు. పలువురు మాట్లాడుతూ, సత్యసాయి సమాజానికి ఎన్నో విలువైన సేవలు చేశారని కొనియాడారు. పేదలకు విద్య, వైద్యం, త్రాగునీరు, వంటి సేవలను అందించారని వివరించారు. సేవ, ప్రేమ, కరుణ వంటి అంశాలతో సమ సమాజ స్థాపన కొరకు పుట్టపర్తి సత్యసాయి పాటుపడ్డారని వివరించారు. ఈ జయంతి వేడుకలలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు భీమ్ సేన్, కన్వీనర్ హరి చరణ్, సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలు





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్23:** నారాయణపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో స్వేరోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ దివాస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా నాయకులు, స్వేరోస్ కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నారాయణపేట జిల్లా అధ్యక్షుడు నడ్డి రాజు మాట్లాడుతూ, "ప్రతిజ్ఞ దివాస్ అనేది జ్ఞాన యోధులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని గుర్తుచేసుకుంటూ స్వేరోస్ దేశవ్యాప్తంగా జరుపుకునే ప్రత్యేక వేడుక" అని అన్నారు. విద్యా రంగంలో వేలాది మంది పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులను ఉన్నత స్థాయిలకు చేర్చడంలో ప్రవీణ్ కుమార్ చేసిన సేవలు విశేషమని తెలిపారు. "ఎవరెస్ట్ శిఖరం నుంచి సముద్ర గర్భం వరకూ పిల్లలను పంపించిన గొప్ప గురువు" అంటూ ఆయన ప్రవీణ్ గారి సేవలను కొనియాడారు. ప్రతి సంవత్సరం ఒక ప్రతిజ్ఞ తీసుకుని దేశవ్యాప్తంగా అమలు చేయడం స్వేరోస్ సంప్రదాయమని పేర్కొంటూ, "విద్య ద్వారానే పేద పిల్లల భవిష్యత్తు మారుతుందని విశ్వసించిన ఆ మహానుభావుని ఆశయాలు నిజం కావాలంటే మనమంతా కలిసి పని చేయాలి" అని నడ్డి రాజు పిలుపునిచ్చారు. అక్షరం %–% ఆరోగ్యం %–% ఆర్థికం %–% ఆత్మగౌరవం అనే స్వేరోస్ ధ్యేయాల ఆధారంగా సమానత్వ సమాజ నిర్మాణం దిశగా సాగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా స్వేరో కోర్ కన్వీనర్ సతీష్‌కుమార్, స్వేరో కోర్స్ వైస్ ప్రెసిడెంట్ పొన్నయ్య, నరేష్ (సోషల్ మీడియా ఇంచార్జ్), చిన్ని కృష్ణ,దుబాయి కృష్ణ తదితర స్వేరోస్ నాయకులు పాల్గొన్నారు. డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఐపీఎస్ (రిటైర్డ్ అదనపు డీజీపీ) జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### నూతన డీసీసీ అధ్యక్షుడు

## సంజీవ్ ముదిరాజ్‌కు ఘన సన్మానం



**మహబూబ్ నగర్ నవంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన సంజీవ్ ముదిరాజ్ ను ఆదివారం ఆయన నివాసంలో పలువురు ఘనంగా సన్మానం చేశారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సిజే బెనహర్, నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అజ్మత్ అలీ, బండి మల్లేష్.. ఏర్పుల నాగరాజు, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ జిల్లా కేంద్రంలో మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీఎన్జీవో మాజీ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి ని ఆయన నివాసంలో నూతన డీసీసీ అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, బెనహర్, మధుసూదన్ రెడ్డి, గట్టు వెంకటరెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సత్యసాయి జయంతి సందర్భంగా

## హాస్టల్ పిల్లలకు 100 రగ్గుల పంపిణీ

అదనపు రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్





**మహబూబ్ నగర్ నవంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** సత్యసాయి బాబా జయంతి సందర్భంగా సేవా సమితి అందించిన 100 రగ్గులను బోయపల్లి, ధర్మాపూర్ హాస్టళ్లలోని విద్యార్థులకు అదనపు రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్ పంపిణీ చేశారు. హాస్టల్ సందర్శనలో భాగంగా స్టోర్‌రూమ్, వంటగది, మెనూ తదితర వసతులను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ముందుకు రావాలంటే చదువు పట్ల ఆసక్తి పెంచుకుని కొత్త విషయాలు నేర్చుకుంటూ ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. సత్యసాయి బాబా సేవా తత్వాన్ని అనుసరిస్తూ హాస్టల్ విద్యార్థులకు అవసరమైన ఈ రగ్గులు అందించిన సేవా సమితి సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### అయ్యప్ప స్వామి మహా పడిపూజ

## గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ నవంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్ నగర్ నగరంలోని జగదాంబ కాలనీలో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో డిసెంబర్ 5న జరిగే అయ్యప్ప స్వామి సామూహిక మహా పడిపూజ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే, అయ్యప్ప స్వామి మహా పడిపూజ భక్తులకు ఆధ్యాత్మిక శాంతి, సన్మార్గం ప్రసాదించే పర్వదినమని పేర్కొన్నారు. సామూహికంగా జరిగే ఈ పవిత్ర మహోత్సవాన్ని ప్రతి భక్తుడూ దర్శించడం గొప్ప భాగ్యమని అన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, గురుస్వామి మెట్టుకాడి శ్యాంసుందర్, గురుస్వామి నగేష్, అయ్యప్ప స్వాములు వెంకటేష్, రాకేష్, రాహుల్, నాయకులు ఫయాజ్, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అటవీ శాఖ నర్సరీలకు

## పాలిథిన్ సంచుల సరఫరా: టెండర్ల ఆహ్వానం

**మహబూబ్ నగర్ నవంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** అటవీ శాఖ మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అవసరాల కోసం గస్సెటెడ్ పాలిథిన్ సంచులు తయారీ – సరఫరా చేసేందుకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ నర్సరీలకు అవసరమైన పాలిథిన్ సంచుల పరిమాణాలు ఈ విధంగా ఉన్నాయి: 1. 4"%ఇ%7" %–% 300 గేజి, 2. 5"%ఇ%9" %–% 300 గేజి, 3. 6"%ఇ%8" %–% 300 గేజి, 4. 9"%ఇ%11" %–% 400 గేజి, 5. 14"%ఇ%15" %–% 500 గేజి. టెండర్ ఫారాలు ఈ నెల 24, 25 తేదీల్లో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో లభిస్తాయని తెలిపారు. ఫారం కోసం రూ.3,000/– డిమాండ్ డ్రాఫ్టును జిల్లా అటవీ శాఖ అధికారి, మహబూబ్ నగర్ పేరిట ఏదైనా జాతీయ బ్యాంకుపై తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. సీల్డు టెండర్‌ను ఈ నెల 25న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య దాఖలు చేయాలని సూచించారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లను తెరుస్తారని తెలిపారు.

# 63 ఏళ్ల నిత్య విద్యార్థికి రాష్ట్ర గౌరవం

– డాక్టర్ అతీఖ్ అహ్మద్‌కు తొలి విద్యామంత్రి స్మారక అవార్డు





**మహబూబ్ నగర్ నవంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** వయస్సు చదువుకు అడ్డుకాదని మరోసారి నిరూపించిన 63 ఏళ్ల నిత్య విద్యార్థి, మాజీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు డాక్టర్ అతీఖ్ అహ్మద్‌కు "భారత తొలి విద్యామంత్రి స్మారక అవార్డు" రాష్ట్ర స్థాయిలో ప్రదానం చేశారు. టోలిచౌకిలోని వి.ఐ.పీ. ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన ఈ వేడుకలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, అటవీశాఖ అధికారి అక్బర్ అవార్డును అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారత రత్న, తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ ఆల్ మైనార్టీ వర్కర్స్ %ఈ% ఎంప్లాయీస్ అసోసియేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. అవార్డు విజేత ప్రకటనతో సభలో హర్షధ్వానాలు మార్మోగాయి.

**35 ఏళ్ల సేవ – ఇప్పుడు న్యాయ విద్యలో అధ్యయనం**

మూడు దశాబ్దాలపాటు ఉపాధ్యాయుడిగా, హెడ్‌మాస్టర్‌గా వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శకుడైన డాక్టర్ అతీఖ్ అహమద్, పదవీ విరమణ తర్వాత కూడా చదువుపై అదే అంకితభావం కొనసాగిస్తున్నారు. 63 ఏళ్ల వయసులోనూ ఎల్ఎల్‌బీ చదువుతూ కళాశాల బెంచ్‌పై కూర్చోవడం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టింది.

రాష్ట్ర – జిల్లా స్థాయిల్లో అనేక అవార్డులు అందుకున్న అతీఖ్ అహమద్ సేవా కార్యక్రమాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర, పెన్షన్ మార్గదర్శకతలో విశేష అనుభవం విస్తృతంగా ప్రశంసలు పొందాయి.

**"విద్య నా ఆత్మ" అవార్డు స్వీకరణ సమయంలో భావోద్వేగం**

"విద్యే నన్ను నడిపించిన శక్తి. ఈ అవార్డును నా స్వర్గీయ తల్లిదండ్రులు, నా గురువులందరికీ అంకితం చేస్తున్నాను" అని డాక్టర్ అతీఖ్ అహ్మద్ హృదయపూర్వకంగా చెప్పారు. సమాజానికి స్ఫూర్తి %–% జీవితాంతం విద్యార్థిగా నిలిచిన ఆదర్శ ఉపాధ్యాయుడు పదవీ విరమణ తర్వాత విశ్రాంతి తీసుకోకుండా కొత్త డిగ్రీ కోసం తిరిగి చదువుకు వెళ్లడం, ఆయనను నేటి తరానికి ఆదర్శంగా నిలబెట్టింది. విద్య ఒక ప్రయాణం, లక్ష్యం కాదని ఆయన జీవితం చెబుతోందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. అతీఖ్ అహమద్ ఈ అవార్డుకు ఎంపిక చేసిన పెన్షనర్స్ యూనియన్ అధ్యక్షుడు జావీద్‌తో పాటు అల్ మేవా అధ్యక్షుడు ఫరూఖ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి వహీద్ షా మరియు నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా సంక్షేమానికి మరో అడుగు

- కళ్యాణ చెక్కులు చీరల పంపిణీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు






**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్** మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి – ఇందిరా మహిళా శక్తి సారే పంపిణీ కార్యక్రమంలో మహిళాభివృద్ధి పై జ్ఞానోదయం కలిగించిన రాష్ట్ర ఆప్కారి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగ ఆదివారం కొల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన వీపనగండ్ల, చిన్నంబావి, పానగల్ మండలాకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు మండల కేంద్రంలో మంత్రి చేతుల మీదుగా చీరలు, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే కొన్ని అమలు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు. 500 కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కార్యక్రమం ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల కొంతమంది లబ్ధిదారులకు అందడం లేదని వాటిని క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి త్వరలోనే అర్హులందరికీ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీలు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని దీనివల్ల మహిళలు తమ బంధువుల ఇళ్లకు వెళ్లడం, దైవదర్శనాలు, పర్యాటక ప్రాంతాలు తిరిగి రావచ్చని దానివల్ల మహిళలు ప్రపంచంలోని అనేక కొత్త విషయాలను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాయితీ రుణాలు, వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, సోలార్ పవర్, మహిళా క్యాంటీన్ వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం భాగస్వాములను చేస్తుందన్నారు. తాత ముత్తాతల నుండి కష్టపడుతున్న ప్రభుత్వము తరపున అనేక సంక్షేమ కార్యక్రమాలు ఉచితాలు ఇస్తున్నా ఇప్పటికీ అనేక కుటుంబాలు ధనవంతులు కాకపోవడానికి ప్రధాన కారణాలను ఉదాహరణలతో వివరించారు ఆర్థిక స్తోమత లేకున్నా లక్షలు ఖర్చు చేసి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం,సరైన శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు చేస్తుండటం, పుట్టు చీర, పుట్టు పంచె ఫంక్షన్ లు అని పోటాపోటీగా లక్షల్లో ఖర్చు చేస్తూ ఎంత సంపాదించిన, ప్రభుత్వం ద్వారా ఎన్ని ఉచితాలు ఇచ్చిన అప్పుల పాలవుతున్నారని వివరించారు. పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించి ఉపాధ్యాయ పోస్టుకు అర్హత సాధించిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తారని, పోటీ పరీక్షల్లో రాణించలేని, అంతంత పరిజ్ఞానం ఉన్న వాళ్ళు ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తారు. అలాంటప్పుడు పిల్లలను ఉత్తమ ఉపాధ్యాయుల వద్ద పాఠాలు నేర్చుకునేందుకు పంపకుండా నాణ్యతలేని ప్రైవేట్ పాఠశాలలకు పంపించి లక్షల్లో ఖర్చు పెట్టి అప్పుల పాలవడం ఎంతవరకు సమంజసమని మహిళలను ప్రశ్నించారు. ఇప్పటికైన మహిళలు విజ్ఞతతో ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పాటించడం, ప్రతి రోజు ఇంటిల్లిపాది కనీస వ్యాయామాలు చేయడం, అనవసర ఆర్భాటాలు, ఖర్చులు చేయకుండా విజ్ఞతతో ఆలోచించి కోటీశ్వరులు కావాలని మహిళలను సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదరపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఇందిరమ్మ సారి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మహిళలు ఆర్థికంగా బాగుపడాలని ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తూ సహకారం చేస్తుందన్నారు. మహిళలకు ఇస్తే కుటుంబం బాగు చేస్తుందని మహిళలకే క్యాంటీన్ లు, పెట్రోల్ బంక్ లు, ఇందిరమ్మ ఇళ్లు, రాయితీ రుణాలు తదితర అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మహిళలకే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, వీపనగండ్ల, చిన్నంబావి, పాన్గల్ మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మహిళా సమాఖ్య మండల అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

– ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు పిలుపు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్23:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు కొడంగల్ పర్యటనకు రానుండగా,ఈ సందర్భంగా నిర్వహించనున్న ప్రజాసభను విజయవంతం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ నర్సిములు ప్రజలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి మద్దూరు%–%కొత్తపల్లి మండలాలకు చెందిన నాయకులు, ప్రజలు, ముఖ్యంగా మహిళలు భారీ సంఖ్యలో సభకు హాజరుకావాలని ఆయన కోరారు.సీఎం పర్యటన ఈ ప్రాంత అభివృద్ధికి కీలకమైందని, ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలకు పరిష్కారాలు కలిగే అవకాశం ఉందని నర్సిములు తెలియజేశారు. వివిధ అభివృద్ధి కార్యాక్రాకమాల శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు, సంక్షేమ పథకాలు ప్రారంభిస్తారు. అనంతరం బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో చేరి సమావేశాన్ని ఘనవిజయవంతం చేయాలని ఆయన కోరారు.కొడంగల్ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన మలుపు కావొచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం స్థానిక నాయకులు,అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు.

## నీటి సరఫరా 24 గంటల నిలిపివేత

– ప్రజలకు ముందస్తు హెచ్చరిక

**మహబూబ్ నగర్ నవంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబ్ నగర్‌లోని క్రిస్టియన్ పల్లి ప్రాంతం వద్ద 1200 ఎంఎం పైపులైన్‌ను ఎన్‌హెచ్ రోడ్డు విస్తరణ పనుల భాగంగా మార్చడం జరుగుతున్నందున, మొత్తం 24 గంటల పాటు నీటి సరఫరా నిలిపివేయబడుతుంది అని మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వహక అభియంత డి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నీటి సరఫరా నిలిపివేయబడే సమయం: 24-11-2025 సాయంత్రం 6:00 గంటల నుండి 25-11-2025 సాయంత్రం 6:00 గంటల వరకు, ఈ పైప్‌లైన్ మార్పిడి పనుల కారణంగా రాంరెడ్డి గూడెం నీటి శుద్ధి ప్లాంట్ నుండి వెళ్లే మహబూబ్ నగర్ పురపాలకానికి పాక్షికంగా మన్యంకొండ నీటి శుద్ధి ప్లాంట్ నుండి సరఫరా అయ్యే మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలోని 258 గ్రామాలకు, నారాయణపేట, మక్తల్, దేవరకద్ర పురపాలకాలకు పూర్తిగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకొని, తగిన జాగ్రత్తలు తీసుకొని, సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కాంగ్రెస్‌కు కొత్త ఊపు

– సంజీవ్ ముదిరాజ్‌కు శామ్యూల్ దాసరి అభినందనలు
– కాంగ్రెస్ నూతన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన క్రిస్టియన్ మైనారిటీ నాయకుడు శామ్యూల్ దాసరి



**మహబూబ్ నగర్ నవంబర్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )** మహబూబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సంజీవ్ ముదిరాజ్ కు నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ శామ్యూల్ దాసరి ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శామ్యూల్ దాసరి మాట్లాడుతూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి సంజీవ్ ముదిరాజ్ నాయకత్వం మరింత సహాయకారిగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ విస్తరణ, మైనారిటీల అభ్యున్నతి దిశగా నూతన డీసీసీ అధ్యక్షుడు సమర్థంగా పనిచేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ శామ్యూల్ దాసరి శుభాకాంక్షలను స్వీకరిస్తూ, అందరి సహకారంతో పార్టీని జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

## 'ఇనుగాల'కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**ఆత్మకూరు, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఆత్మకూరు ముద్దుబిడ్డ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూర్ మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఇనుగాల ను మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇనుగాల మాట్లాడుతూ.. పార్టీ కోసం పని చేసే వారికి మంచి భవిషత్తు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఏరుకొండ రవిందర్ మాట్లాడుతూ.. ఇనుగాల ఆధ్వర్యంలో పరకాల నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభ్యున్నతి సాధించి, కార్యకర్తలకు అండగా నిలుస్తుందన్నారు. ఇనుగాలను కలిసిన వారిలో ఆత్మకూరు మండల ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీ మార్క సుమలత రజినీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచ్ బూర రాజేందర్, మండల నాయకులు గఫూర్, శంకర్, బాబు తదితరులు ఇనుగాలను కలిసిన వారిలో ఉన్నారు.

## త్రైత సిద్ధాంతంపై అవగాహన అవసరం

భగవద్గీత త్రైత సిద్ధాంత గ్రంథాలపై ప్రచారం చేస్తున్న హుజురాబాద్ కమిటీ సభ్యులు





**నడికూడ నవంబర్ 23 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లె గ్రామంలో త్రైత సిద్ధాంతం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాలను ప్రచార రథం ద్వారా ఆదివారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ, ప్రజలు జ్ఞానమార్గంలో నడిచి ముక్తిని పొందాలనే ఉద్దేశంతో దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని మతాలు నిషేధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షులు పేర్కొన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుందని ప్రతి ఒక్కరూ కర్మయోగము విశిష్టత త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామని వారు పేర్కొన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజించబడి ఉన్నాడని జీవాత్మ ఆత్మ పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు.

భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తి యోగం, అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తినిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి చారి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, రమేష్ చారి, కుమారస్వామి, రామస్వామి, గోపికృష్ణ, వంశీకృష్ణ, శివ సాయి, రవీందర్, సంతోష్, నక్షత్ర, రాహుల్ చారి, అభిరామ్ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, రాధిక, శ్రీదేవి, ప్రియాంక, అద్వితీయ శకుంతల, జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

## వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి

– సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి



**హసన్‌పర్తి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** ఇటీవలి భారీ వర్షాల వల్ల పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ప్రకటించి న్యాయం చేయాలని హనుమకొండ జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో ఆదివారం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మంద సుచందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ: అకస్మాత్తుగా కురిసిన వర్షాలతో వడ్లు, పత్తి సహా అనేక పంటలు పూర్తిగా నాశనం కావడంతో రైతులు తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడినట్లు తెలిపారు. పంట నష్టం కేసులో రైతుల పరిస్థితి బాధాకరంగా మారినా ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం ఆక్షేపారమన్నారు. తడిసిపోయిన వడ్లు, చెడిపోయిన పత్తిని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు సరైన నష్టపరిహారం ప్రకటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రైతు కుటుంబాలు జీవనోపాధి కోల్పోతున్న వేళ ప్రభుత్వ నిర్లక్ష్యం మరింత ఆందోళన కలిగిస్తోందని ఆరోపించారు. సమస్య పరిష్కారంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతుల హక్కుల కోసం సీపీఐ(ఎం) తీవ్ర ఉద్యమాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలిచి పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో హసన్‌పర్తి మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, మండల కమిటీ సభ్యులు వేణు రజిత, పుల్ల అశోక్, వేలు సుమన్, నాంపల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి చింతా రామనారాయణ ఆశయాల సాధనే నిజమైన నివాళి



### కామ్రేడ్‌ను స్మరించిన సిపిఐ నాయకులు

**హసన్‌పర్తి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** సమాజంలో అసమానతలు, వివక్ష, దోపిడీ నిర్మూలన లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ తాలూకాలో నిరంతర పోరాటాలు కొనసాగిస్తున్న తరుణంలో, ఆ ఉద్యమాల ప్రభావంతో 1980లో జయగిరి గ్రామానికి చెందిన చింతా రామనారాయణ సిపిఐలో చేరి క్రియాశీల నాయకుడిగా ఎదిగారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సీనియర్ నాయకుడు మోతె లింగారెడ్డి పేర్కొన్నారు. జయగిరిలో గౌడ సంఘ కార్యకర్తగా, తరువాత సిపిఐ నాయకునిగా ఎదిగిన రామనారాయణ 1987 నుంచి 1994 వరకు గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు నిస్వార్థ సేవలు అందించారని వారు స్మరించారు. ఆదివారం జయగిరి గ్రామంలో ఆయనకు ఎర్రగుడ్డ కప్పి, పూలమాలలు సమర్పించి పార్టీ తరపున ఘనంగా నివాళులర్పించారు. ఆరు దశాబ్దాల పాటు పార్టీ సిద్ధాంతాలకు అంకితభావంతో పనిచేసిన చింతా రామనారాయణ మరణం కమ్యూనిస్టు పార్టీకి, ఆయన కుటుంబానికి తీరనిలోటు అని నాయకులు విచారించారు. నిజాయితీ, నిబద్ధతకే ప్రతిరూపమైన అమరజీవి రామనారాయణ సేవలు చిరస్మరణీయమని పునరుద్ఘాటించారు. అంత్యక్రియల్లో సిపిఐ సీనియర్ నాయకులు రాజమౌళి, మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, మండల కార్యదర్శి, జయగిరి శాఖ కార్యదర్శి గడ్డం చంద్రమౌళి, కుటుంబ సభ్యులు సీతారామనారాయణ కుమారులు స్వామి, మధు, సిహె??. తిరుపతి, కూతురు స్వరూప, భార్య శకుంతల, పల్లె కుమారస్వామి, కొంగంటి కుమారస్వామి, మోటపోతుల రాజు, తాళ్లపల్లి సాగర్, తాళ్లపల్లి చిరంజీవి, పూజ రాజయ్య, పిట్టల రవి, తాళ్లపల్లి సదానందం, యాటకాల కుమారస్వామి, మల్లేశం తదితర బంధుమిత్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు





**వరంగల్ కలెక్టరేట్ 23 (ప్రజాజ్యోతి) :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ఉత్సవాల ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన భగవాన్ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, సత్యసాయి ట్రస్ట్ భక్తులు, జిల్లా అధికారులు భక్తి శ్రద్ధలతో పూలమాలలు సమర్పించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా స్ఫూర్తి, ఆయన బోధించిన మానవతా విలువలను స్మరించుకుంటూ జిల్లాలో విద్యార్థులను సన్మార్గంలో నడిపించుటకు స్ఫూర్తి అనే కార్యక్రమాన్ని రిటైర్డ్ ఉద్యోగస్తులు మరియు జిల్లా అధికారులు నిర్వహించడం జరుగుతుందని ఇందులో సత్యసాయి భగవాన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని పిల్లలకు సన్మార్గాన్ని బోధించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ని పురస్కరించుకొని సత్యసాయి ట్రస్ట్ వారు శ్రీ సత్య సాయి బాబా గురించి వారు చేసిన సేవలను 10 మందికి పంచే ప్రయత్నంలో భాగంగా ఆదివారం శత జయంతి ఉత్సవం వేదికగా మారినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి డిఆర్ఓ విజయలక్ష్మి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, స్పోర్ట్స్ అండ్ యూత్ ఆఫీసర్... సంబంధిత శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




**భీమదేవరపల్లి, నవంబర్ 23, (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆదివారం రోజున రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పక్షాన 18 సంవత్సరాల పైన ఉన్న మహిళలందరికీ సారే చీరలను అందిస్తుందన్నారు. సిరిసిల్ల లో నాణ్యమైన చీరలను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయించిందన్నారు. మహిళలకు ఐక్యత కి చిహ్నంగా ఈ చీరలు ఉపయోగపడనుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్, ఆర్టీసీ బస్సులకు యజమానులవుతున్నారని తెలిపారు. మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుంటారనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల ఎల్కతుర్తి లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని, భీమదేవరపల్లి లో కూడా త్వరలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంఎన్జే కాన్సర్ హాస్పిటల్ నుండి మండలంలో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు, కరీంనగర్ లయన్స్ క్లబ్ నుండి కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మహిళలు, వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలననే స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని చెప్పారు. ప్రభుత్వం ఇంటింటికి చేసిన సర్వే లో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలు ఆ స్థాయికి చేరుకోవడానికి గల కారణాలు చూస్తే ఆ ఇంట్లో ఉన్నత చదువులు చదివిన వారు ఉంటేనే ఆ ఇల్లు అభివృద్ధి చెందిందనే విషయం తేలిందన్నారు. మీరు తిన్నా తినకున్న మీ పిల్లలను మంచిగా చదివించాలని కోరారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తరుపున అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.

**భీమదేవరపల్లి, ఎల్కతుర్తి :** సెరీ కల్చర్ హబ్ గా ఉండేది దానిని పట్టు కోల్పోకుండా మరింత అభివృధి చేసేలా కృషి చేస్తామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఉక్కు మహిళ అని, ఆమె కుటుంబాన్నే కాదు దేశాన్ని ఐక్యంగా నడిపిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో మనమంతా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మధ్య సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, పత్తి విక్రయించేందుకు వరంగల్ ఎనుమాముల మార్కెట్ కు వెళ్లకుండా ఇక్కడే కొనుగోలు కేంద్రాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మహిళా సంఘాలు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టీ సారే అందించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆరోగ్యంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూజ మహిళల ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. జిల్లాలో సెరికల్చర్ యూనిట్లను మహిళా సమాఖ్యల ద్వారా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలు వరి ధాన్యం కొనుగోలు మాత్రమే చేసేవారని, కానీ ఇప్పుడు మహిళలకు ప్రత్యేక గుర్తింపు రావాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నాణ్యతతో చీరలను తయారు చేయించి అందిస్తుందన్నారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మహిళలు భిన్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మహిళల కోసం వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, వైస్ చైర్మన్ స్రవంతి, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**వర్ధన్నపేట నవంబర్ 23, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని ఇల్లంద గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలను అందజేసిన మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి పేరుతో మహిళలలకు నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నామని, మంచి డిజైన్లతో చీరలు రూపొందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్రప్రసాద్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, సీసీ రమాదేవి, వివోఏలు తక్కళ్లపెల్లి పద్మ, కత్తి స్రవంతి, తక్కళ్లపెల్లి శోభ, ఆకుల స్రవంతి, రమ, రమ్య, వివో సంఘాల అధ్యక్షులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులను హరించే కుట్ర చేస్తున్నారు

– సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న



**పాలకుర్తి నవంబరు 22/ప్రజాజ్యోతి :** కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడంతో కార్మికుల హక్కులకు అత్యంత ప్రమాదకరంగా ఉన్న అ నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారుఈ సందర్భంగా సోమన్న పాల్గొనిమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల పేరుతో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను నవంబర్ 21-2025 నుండి అమలు చేయాలని నిర్ణయించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. దేశ సంపద సృష్టికర్తలుగా ఉన్న కార్మిక వర్గం గత ఐదేళ్లుగా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అనేక రూపాల్లో పోరాటాలు సమ్మెలు నిర్వహించిందని, కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారుల లాభం కోసం కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు వీలు కల్పిస్తుంది అన్నారు. పని గంటలు పెరగడంతో పాటు కార్మికుల జీవితాలు దూర్భరంగా మారిపోతున్నాయి అన్నారు, కార్మికుల కుటుంబాలకు రావలసిన రాయితీలు కోల్పోతారని, లేబర్ కోడ్ ల అమలుకు రూల్స్ నిర్ణయించడంతో యాజమాన్యాల దోపిడీకి అంతులేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు, ఈ క్లిష్ట పరిస్థితుల్లో నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా యావత్ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు జఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంబటి సోమయ్య, వెంకన్న, షేర్ సమ్మయ్య, పెండ్లి భాస్కర్, రాచర్ల రాజు, బోడ యాకయ్య, సోమయ్య, జీడి శ్రీను, జి శోభన్, జి విష్ణు, మైబు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌ల కేటాయింపులో దళితులకు తీవ్ర అన్యాయం

– దళిత సంఘం నాయకుడు వావిలాల జనార్ధన్

**ఏటూరు నాగారం నవంబర్ 23 ప్రజాజ్యోతి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కేటాయింపు లో దళితులకు తీవ్రంగా అన్యాయం జరిగిందినీ దళిత సంఘం నాయకుడు వావిలాల జనార్ధన్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం పాత్రికేయుల సమావేశంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ మాట్లాడుతూ ఏటూరునాగారం మండలంలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు 6 గ్రామపంచాయతీలో వార్డ్ నెంబర్ ఒక్క ఎస్సీ రిజర్వేషన్ కూడా లేకపోవడం బాధాకరం అన్నారు. రామన్న గూడెం కి జనరల్ కేటాయించడం వెనుక అంతర్యం ఏమిటి అన్నారు. గతంలో కూడా జనరల్ గా రిజర్వేషన్ కేటాయింపు చేశారు. 3 సార్లు బీసీ ఇతర రిజర్వేషన్ లు కేటాయించారు. కానీ ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ కేటాయించలేదన్నారు. రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు కేటాయించినప్పటికీ రామన్నగూడెం. ఏటూరు నాగారం గ్రామపంచాయతీలకు ఎస్సీ రిజర్వేషన్ రావాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఎస్సీ దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. 1957 ఎన్నికల ఎస్సీ రిజర్వేషన్ గ్రామపంచాయతీలో ఉండేది కాంగ్రెస్ పరిపాలనలో దళితులకు 6 గ్రామ పంచాయతీల దళితులకు అన్యాయం చేసినది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల టైంలో కామారెడ్డి ఎస్సి డిక్లరేషన్ చేసినప్పుడు డిక్లరేషన్ లో ఉన్న రిజర్వేషన్ అమలు చేయలేదు కానీ స్థానిక ఎన్నికల్లో గ్రామపంచాయతీలో ఎస్సి వార్డ్ నెంబర్ రిజర్వేషన్ తీసేయడమనేది. దుర్మార్గమైన చర్య అన్నారు. గ్రామపంచాయతీలో ఎస్సీలు జనాభా ప్రాతిపాతికంగా ఎక్కువ శాతం ఉన్నా కూడా రిజర్వేషన్ ఇవ్వకపోవడం అనేది దుర్మార్గం అన్నారు. దళితులు కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండాలీనీ రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ దళితులకు పెద్దపీట వేస్తామని తెలిపారు ఏటూరునాగారం మండలంలో దళితులందరూ ఒక తాటిపైకి రావాలని అన్నారు ఎస్సీకు రిజర్వేషన్ 2011 ప్రకారంగా తీయడం బీసీలకు 2024 లెక్కల రిజర్వేషన్ తీశారు కానీ 2024 లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా కూడ పెరిగినారు ఈ గ్రామపంచాయతీలో కొండాయి షాపల్లి చిన్నబోయినపల్లి శివపురం చల్పక ముళ్ళకట్ట ఈ గ్రామ పంచాయతీలో దళితులు అందరూ ఏ ఎన్నికలు పెట్టిన కూడా ఒక్క ఓటు వేయద్దు అన్నారు

## చక్రు తండాలో హై జెనిక్ వాటర్ క్యాన్‌ల పంపిణి

– బిల్లా సుధీర్ రెడ్డి, – శివాని చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్






**రాయపర్తి నవంబర్ 23, ప్రజాజ్యోతి :** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బిల్లా శివాని రేడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు చక్రు తండాలో హై జెనిక్ వాటర్ క్యాన్లను అందజేసిన ట్రస్ట్ చైర్మన్ , టి పి సి సి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రేడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, భూక్య సమ్మయ్య చిర్ర మల్లయ్య, ఉల్లెంగల నరసయ్య ,ఉల్లెంగల యాదగిరి, బీరం వెంకటరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ లేత ఆకుల సుమతి యాదవ రెడ్డి బండ యాదగిరి ,చిర్ర సామేలు గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్ ,గుగులోతు వెంకన్న, లక్ పతి తండావాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాయపర్తి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని చెప్పారు.

## మాధన్నపేట చెరువులో చేపపిల్లల విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద



**నర్సంపేట/నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని మాధన్నపేట చెరువులో చేప పిల్లలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి విడుదల చేశారు. మొత్తం 6 లక్షల 81 వేల చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద చెరువైన మాధన్నపేట మత్స్య సహకార సంఘంలోని ప్రతీ సభ్యుడు చేపల పెంపకం లో నైపుణ్యం పెంపొందించుకొని ప్రైవేట్ వ్యక్తులకు చేపల ఉత్పత్తిని అప్పగించకుండా వారే నిర్వహించాలని కోరారు. మొత్తం 11 లక్షల 50 వేల విలువైన చేప పిల్లలు విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో మత్స్యోత్పత్తి చాలా కీలక పాత్ర పోషిస్తుందని, ఈరోజు చేప పిల్లలను చెరువులో వదిలించడం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరగడమే కాకుండా, ప్రజలకు పోషకాహార భద్రతను కూడా మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల సహాయాలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. రైతులు, యువకులు, మహిళా సంఘాలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని, ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రాంరెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి ,మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళాల సంక్షేమానికి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుంది




**మోర్తాడ్ నవంబర్23(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అభివృద్ధికి పాటుపడుతోందని మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు అన్నారు. ఆదివారం మోర్తాడ్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కాంగ్రెస్ నాయకులు చేశారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి మహిళల నుండి మంచి స్పందన వచ్చిందనిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు మహిపాల్ నవీద్ సీనియర్ నాయకులు గిర్మాజీ గోపి లడ్డు గంగాధర్ నాగభూషణంఅర్గుల్ రమేష్ చిన్న గంగారం కొమిరే శ్రీధర్ భూపతి గంగాధర్ లింగారెడ్డి వడ్యాట్ నవీన్ దాప రవి ఐకేపీ సీసీలు శ్రీనివాస్ సంతోష్ అధికారులు మహిళలు పాల్గొన్నారు.

## నేరల్ తాండ-చేద్మల్ గ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ






**గాంధారి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)** స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు గాంధారి మండలంలోని నేరల్ తాండ మరియు చేద్మల్ గ్రామాల్లో ఆదివారం డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. నేరల్ తాండలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ చందా నాయక్, గ్రామ అధ్యక్షుడు బస్సీ రవీందర్, గ్రామ యువజన సంఘం అధ్యక్షుడు బస్సీ బంతియా తదితరులు పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు. గ్రామ మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం పట్ల స్థానిక మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గాంధారి మండలంలోని చేద్మల్ గ్రామంలో కూడా డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గైని సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గైని విట్టల్, బెస్త శృతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రెండు గ్రామాల్లోనూ చీరల పంపిణీ కార్యక్రమాలు ఉత్సాహంగా సాగగా, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలి

**– శ్రీ లలితా మహా త్రిపుర సుందరి దేవి ఆలయ అర్చకులు వినోద్ శర్మ, ఉమేశ్-శర్మ, రామశర్మ**



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 22. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి ఎన్జీవోస్ కాలనీలోగల,శ్రీవారహీ రాజశ్యామలా - సమేత-శ్రీలలితా మహా త్రిపురసుందరీదేవి-ఆలయ,అభివృద్ధి పనులకు భక్తులు సహకరించాలని ఆలయ అర్చకులు వినోద్ శర్మ, ఉమేశ్-శర్మ, రామశర్మ కోరారు. ఆదివారం ఆలయ పనులలో'భాగంగా, అమ్మవారి దేవాలయము ముందు స్లాబు పనుల ప్రారంభమునకు అర్చకులు వినోద్ శర్మ, ఉమేశ్-శర్మ, రామశర్మ, ప్రవీణ్-శర్మ, దేవాలయకమిటీ అధ్యక్షులు సిద్ధిరెడ్డి, కార్యదర్శి దామోదర్, కోశాధికారి శ్రీనివాస్, -భక్తులు,దాతలు, అతిథులుగా ప్రముఖ వేదపండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ ఆచార్యత్వంలో పూజా కార్యక్రమము నిర్వహించారు. వారాహి - రాజ్యశ్యామల లలితా త్రిపుర సుందరి క్షేత్ర అభివృద్ధి పనులలో భక్తులు తమ వంతు సేవచేసుకో గోరేవారు అర్చకులను, కమిటీ నీ ప్రదించాలని అర్చకులు తులను ఈ సందర్భంగా కోరారు.

## మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం

**– రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**





**మాచారెడ్డి నవంబర్ 22.(ప్రజా జ్యోతి)** మాచారెడ్డి మండల కేంద్రంలో "మహిళా ఉన్నతి%ొ% తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, మహిళలకు చీరలు అందజేస్తూ ఎహిళల ఆర్థిక, సామాజిక ప్రగతి రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ




**సదాశివనగర్ నవంబర్ 23 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం యాచారం గ్రామంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమ%శీ% లో భాగంగా ఇందిరమ్మ చీరలను మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంగ్య నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. రాజకీయాల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించడం కోటి మంది ఆడబిడ్డలను కోటేశ్వర్లు చేయాలని లక్ష్యంతో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుందని అన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మహిళను కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల అధ్యక్షులు సి.ఏ, రమేష్, కవిత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇసుక నాయకుల జేబులు నింపుతున్న ఇసుక

**– దూరం, దగ్గర బట్టి రేటు – ఉచితం అన్న పేరు మాయమంత్రమే ?.. ఎక్కడ ఉచితం?**





**కమ్మర్‌పల్లి నవంబర్ 23,ప్రజా జ్యోతి.** ప్రజలకు ఉచితంగా ఇసుక ఇస్తామని ప్రభుత్వం జోరుగా ప్రకటిస్తుంటే%ొ% నేలమీద " అసలు కథ మాత్రం వేరేలా ఉందని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇసుక భజనపై పార్టీకి చెందిన కొంతమంది నాయకులు పూర్తిగా ఆధిపత్యంతో ఊరికి కొందరికి మాత్రమే అవకాశం ఇచ్చి నట్లు తెలుస్తోంది., "ఉచితం" అనే మాటను కేవలం పోస్టర్లలో, ప్రకటనల్లో మాత్రమే పరిమితం చేసేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇసుక కావాలంటే**

దూరం పది కిలోమీటర్లు అయితే ఒక్క ట్రిపు 3600, ఇరవై కిలోమీటర్లు అంటే మరో రేటు %దగ్గరలో ఉన్న వారికి కూడా ఒక్క రేటు. "కూలీలు, లోడింగ్,కలిపి ఒక్క ట్రాక్టర్ కు ఛార్జీలు " పేర్లతో 900 రూపాయలు. గ్రామాలలో ఒక్క ట్రాక్టర్ కు 100 డబ్బులు వసూలు చేస్తున్నారనే వినిపిస్తున్నాయి."ఇందిరమ్మ ఇసుక" పేరిట ప్రజలకు సేవ చేస్తామంటూ చెప్పే నాయకులే%ొ% వాస్తవానికి ఈ స్కీమ్‌ను డబ్బు వసూలు యంత్రంగా మార్చేశారని స్థానికుల ఆవేదన. పైగా రసీదు లేకుండా వసూళ్లు జరగడం, ఫిర్యాదు చేసిన వారిని కూడ పాటించు కొని ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయనే సమాచారం. ఇసుక కోసం సర్వే, టోకెన్లు, రిజిస్ట్రేషన్లు అన్నీ పూర్తయ్యాక కూడా % ట్రాక్టరుకు డీజిల్", లోడింగ్ అనే పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. కమ్మర్ పల్లి లో ఇందిరమ్మ ఇళ్ళ పేరిట తెచ్చిన ఇసుక ను నాయకులు డాంపుగా పోసి అధిక ధరలకు అమ్మడానికి తెలుస్తోంది. ఇసుక దొరకని టైం లో ప్రవేట్ ఇళ్ళ కు, తాపీ మెస్త్రీ లకు నాయకులు పోసుకున్న ఇసుక ను అధిక రెట్లకు అమ్ముతారని సమాచారం. ఈ నేపథ్యంలో ప్రభుత్వమే ఉచితంగా ఇస్తున్న ఇసుక స్థానిక నాయకుల చేతుల్లోకి వెళ్లి "దూరం బట్టి రేటు, దగ్గర బట్టి ఒక్క రేటు గా మారడం తో ప్రజ లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపినట్టు ఇసుక వాగులో ఉచితం, కాని అక్కడి నుండి తెచ్చే నాయకుల దగ్గరికి వచ్చే సరికి ఒక్క ట్రిప్ కు 3600 గా మరుతునట్లు తెలుస్తోంది..

## ఉప్లూర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణి



**కమ్మర్‌పల్లి నవంబర్ 23,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం ఉప్లూరు లో ఆదివారం రోజున ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలెపు నరసయ్య మార్కెటింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, ఏపీఎం కిరణ్, మండల కాంగ్రెస్ నాయకులు సుంకేట రవి, గ్రామ నాయకులు కొమ్ముల రవీందర్, తిప్పిరెడ్డి శీను, బోనగిరి బుచ్చన్న అవారి సత్యం, విజయ్ కుమార్,నరేష్ సీసీ నవీన్ కుమార్,విఓ అధ్యక్షరాల్లు రోజా రాణి , భాగ్య, గాయత్రి ,రాజేశ్వరి, రాజకళ, వి ఓఏ లు పాల్గొన్నారు

## పలు గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణి







**కమ్మర్ పల్లి నవంబర్ 23,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం లోని పలు గ్రామాలలోని గ్రామ సమాఖ్య భవనం లో ఆదివారం రోజున ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాలెపు నరసయ్య మార్కెటింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న,ఏపీఎం కిరణ్,సీసీ లు అడెల్లి రవి, భాగ్య వతి,పిర్యా నాయక్, గంగా లలిత, మండల కాంగ్రెస్ నాయకులు సుంకేట రవి,బుచ్చి మల్లయ్య, సింగిరెడ్డి శేఖర్ గణేష్ గౌడు,గుండ్ల రంజిత్, సిబ్బంది పాల్గొన్నారు.

## కోనసముందర్ ఐకెపి భవనంలో ఇందిరమ్మ చీరాల పంపిణీ

**కమ్మర్‌పల్లి నవంబర్ 23 ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం కోనసంద్రం గ్రామంలో ఆదివారం రోజున గ్రామ మహిళ సమాఖ్య భవనంలో ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో అడిషనల్ పీడీ మధుసూదన్ మాట్లాడుతూ మహిళే కుటుంబానికి దీపం,ఆ మహిళ బలపడితే సమాజమే బలపడుతుంది, అని కొనియాడారు. రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి మహిళా ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆర్థిక స్థితిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిరణ్ కుమార్,సీసీ అడెల్లి రవి, పిర్యా నాయక్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామా మహేందర్, సీనియర్ నాయకులు జైడి శ్రీనివాస్,గట్టు హనుమాన్లు,చెంగల అశోక్,జంగం అశోక్, బట్టల సతీష్,సందీప్,గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు సమత,మేఘన,మౌనిక, సిఏలు బాలమణి, నయన,లత,ఐకెపి మహిళలుతదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఏపిఎం సువర్ణ కాంగ్రెస్ నాయకులు





**నిజామాబాద్ రూరల్: నవంబర్, 23 (ప్రజాజ్యోతి)** సిరికొండ మండల కేంద్రంతో పాటు చిన్న వాల్గోట్ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, మహిళా సంఘాల నాయకులు భారీ ఎత్తున హాజరయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా ఈ చీరలు అందజేస్తున్నామని ఏపీఎం సువర్ణ మేడం తెలిపారు. సిరికొండ మండలానికి 11340 చీరలు వచ్చాయని 9000 చీరలు ఆరు మీటర్లవి, 200340 చీరలు తొమ్మిది మీటర్ల వి వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని దృఢ సంకల్పంతో ఆడవాళ్లకు అందిస్తున్న ఇందిరమ్మ చీరలకు మండల మహిళా సంఘాల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. 18 సంవత్సరాల నిండిన మహిళలందరికీ డ్వాక్రా గ్రూప్ మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన స్థానిక ప్రజాప్రతినిధులు, చిన్న వాల్గోట్ గ్రామ శాఖ అధ్యక్షుడు రోండ్ల గోవర్ధన్ మాట్లాడుతూ"ఈసారి కేవలం మహిళా సంఘాలకే కాకుండా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందజేయాలని నిర్ణయించాం. గ్రామంలోని ఒక్క మహిళ కూడా మినహాయింపు కాకుండా అందరికీ అందేలా చర్యలు చేపట్టాం" అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యే నిలబెట్టిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని గ్రామాలను అభివృద్ధిలో నడిపించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. మండలంలో పైలట్ ప్రాజెక్టుగా చిన్న వాల్గోట్ ను ఇందిరమ్మ ఇండ్లకు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ్వం ఉన్నప్పుడు మహిళలకు ఇచ్చిన చీరలు నాసిక రకం 50 నుండి 100 రూపాయల లోపు చీరలను ఇచ్చారని సంవత్సరానికి 18,000 కోట్ల రూపాయలు వృధా చేశారని అన్నారు. ఇందిరమ్మ చీరలు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆధ్వర్యంలో మహిళా స్వశక్తి ద్వారా పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబిసి జనరల్ సెక్రెటరీ గ్యామ శోభన్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ చీరలు అందరికీ ఇస్తామని ఎవరు బాధపడవద్దని ఏదైనా ఎవరికైనా రాకపోతే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అందరికీ అందేలా చూస్తామని శోభన్ అన్నారు. చీరలు పొందడానికి మహిళలు భారీగా తరలివచ్చారు. గ్రామంలో పండగంతా వాతావరణం నెలకొంది. లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలపై సంతోషం వ్యక్తం చేశారు. "ప్రతి ఏడాది ఇలా గుర్తుపట్టుకుని మన కోసం చీరలు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది" అని పలువురు మహిళలు తెలిపారు. ఇందిర మహిళ కమిటీ సభ్యురాలు మాధ స్రవంతి మాట్లాడుతూ.. మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరలు చాలా బాగా ఉన్నాయి మహిళలపై చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి మహిళల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం సువర్ణ, సీసీలు రాజేందర్, సత్యానంద్, సిహెచ్ సరూప, సునీత, మహిళ అధ్యక్షురాలు మారుపాక ఉపాధ్యక్షురాలు ముస్కు మాధవి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేంగం సాయన్న, ఓబీసీ జనరల్ సెక్రెటరీ గ్యామ శోభన్, మైనార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్, మండల యూత్ ఉపాధ్యక్షుడు మొట్టల రామ్, చిన్న వాల్గోట్ గ్రామ శాఖ అధ్యక్షుడు రోండ్ల గోవర్ధన్, సాయి రెడ్డి భూషణ్, కాంగ్రెస్ నాయకులు మహిళ సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా బృందాలు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా నిర్వహించారు.

## తిమ్మాపూర్‌లో మహిళా శక్తి

**– ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం**







**గాంధారి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం మహిళా శక్తి %-% ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డి.ఆర్.డి.ఓ సురేందర్ చేతుల మీదుగా అర్హురాలైన మహిళలకు చీరలను అందజేశారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ సంఘం అధ్యక్షురాలు కాయితి గంగవ్వ, సంఘాల మహిళా సభ్యులు పాల్గొని చీరలను స్వీకరించారు. గ్రామంలోని మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం గ్రామస్థుల్లో సంతోషాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్ద పరమేష్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాయితి సాయిలు, కారోబార్ రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఐకెపి సిబ్బంది ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీలు గౌర్రె రాములు, కుమ్మరి రాజయ్య, తూప్రాన్ కాశీనాథ్ గౌడ్, రాజేశ్వర్, వివో ఏ సవిత తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో మహిళా సంక్షేమంపై దృష్టి సారిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

### హామీలు అమలు చేయకుండా

# ఎన్నికల ముందు చీరల డ్రామా

– కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత ఏర్పుల మహేష్ విమర్శలు



**కొమురవెల్లి, నవంబర్ 23:(ప్రజా జ్యోతి):–** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా మహిళలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించడంతో మహిళలు గుర్తుకువస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎర్పుల మహేష్ తీవ్రంగా విమర్శించారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు మాత్రమే చీరలు అందజేస్తామని చెప్పడం, మరోసారి మహిళలను మోసం చేసే కుట్ర అని మహేష్ విమర్శించారు. అంతేకాక, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ నెలకు రూ 2,500 మహిళలకు ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం బాలిక విద్యార్థులకు స్కూటీలు వంటి వాగ్దానాలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా ఓట్ల సాధనకే కాంగ్రెస్ ప్రభుత్వం చీరల పంపిణీ డ్రామా మొదలుపెట్టిందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ప్రతి బతుకమ్మ పండుగకు నిరభ్యంతరంగా చీరల పంపిణీ జరిగేదనీ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరల పంపిణీ జరిపిన ప్రభుత్వమే బీఆర్ఎస్ అని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటిదాకా అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికలు దగ్గరపడటంతో కాంగ్రెస్ మరోసారి ప్రజలను, ముఖ్యంగా మహిళలను మభ్యపెడుతుందని, అన్ని వర్గాల మహిళలకు సమానంగా చీరల పంపిణీ చేయాలని మహేష్ డిమాండ్ చేశారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీపీఐ నాయకులు



**చేర్యాల నవంబరు 23(ప్రజాజ్యోతి):** సీపీఐ చేర్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి వివాహం చేర్యాల మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర సమితి సభ్యులు పాతూరి సుగుణమ్మ, కనుకుంట్ల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆది సాయన్న, అందే అశోక్, ఎడల వనేశ్, జేరిపోతుల జనార్ధన్, గూడ పద్మ, ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, పాతూరి ప్రశాంత్ రెడ్డి, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం చీరలు అందజేత



**రాయపోల్ ,నవంబర్ 23 (ప్రజా జ్యోతి):–** రాయపోల్ మండల కేంద్ర తో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మహిళా సంఘాల క చీరలను మహిళా సంఘం సభ్యులకు ఎంపీడీవో జమ్లా నాయక్ తో పాటు రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పెట సుధాకర్ మహిళా సంఘాల సభ్యులకు చీరలు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఎంతగానో సేవ చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పటి సుధాకర్, గ్రామ అధ్యక్షుడు నీరుడు నర్సింలు అన్నారు. రాయపోల్ మండలం వడ్డేపల్లి, వీరారెడ్డిపల్లి, రాయపోల్, రాంసాగర్ తదితర గ్రామాల్లో మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జెమ్లా నాయక్. పంచాయతీ కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఉరివేసుకుని కూలీ ఆత్మహత్య

– కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు – దుబ్బాక సిఐ శ్రీనివాస్ వెల్లడి



**దుబ్బాక ప్రతినిధి నవంబర్ 23( ప్రజాజ్యోతి)** అప్పుల బాధతో ఉరి వేసుకొని కూలీ ఆత్మహత్య చేసుకున్న ఘటన దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. దుబ్బాక సీఐ పి.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దప్పు చంద్రం(50) గ్రామంలో కూలి పని చేస్తూ, కుటుంబంతో కలిసి, జీవనం కొనసాగిస్తున్నాడు. గతలో కుటుంబ అవసరాల కోసం కొన్ని అప్పులు చేశాడు. ఇటీవల నాలుగు నెలల క్రితం చేసిన అప్పులు తీర్చేందుకు ఒక ఎకరం భూమిని అమ్మి, కొన్ని అప్పులు తీర్చగా, ఇంకొన్ని మిగిలాయి. దీంతో మిగిలిన అప్పుల గురించి తీవ్రంగా ఆలోచిస్తూ, తనలో తాను బాధపడేవాడు. ఈ క్రమంలో గ్రామ శివారులోని ఒక చెట్టుకు చంద్రం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జరిగిన ఘటన గుర్తించిన స్థానికులు పోలీసులకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని, పంచనామా నిర్వహించి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుని కుమారుడు వినయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## పారిశ్రామిక వాడలో వైన్ షాప్ ఏర్పాటు చేయవచ్చా?

- అధికారుల ప్రమయంతోనే వైన్ షాప్ ఏర్పాటు చేయనున్నారా
- నాయకుల అండతోనే వైన్ షాప్ ఏర్పాటు చేస్తున్నారా
- పారిశ్రామిక వాడలో వైన్ షాప్ ప్రారంభిస్తే చోరీలు జరుగుతాయా మందుబాబలకు అడ్డగా మారుతుందా పారిశ్రామిక ప్రాంతం
- ఏండ్లు గడిచిన ఇప్పటివరకు లేని వైన్ షాపు ఇప్పుడు ఎందుకు అంటున్నారు ప్రజలు








**మనోహరాబాద్, నవంబర్ 23 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా కళ్ళకల్, టి జి ఐ సి పారిశ్రామికవాడలో వైన్ షాప్ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మేజర్ గ్రామపంచాయతీ అయినా కాల్ గ్రామంలో అధిక జనాభా ఉండడంతో ఈ గ్రామానికి రెండు వైన్ షాపులు ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఎఅధికారుల ప్రమేయంతోనే వైన్ షాప్ ఏర్పాటు చేస్తున్నారా. లేక నాయకుల అండదండలతో వైన్ షాప్ ఏర్పాటు చేస్తున్నారా. అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పారిశ్రామిక ప్రాంతం అయ్యి ఏండ్లు గడుస్తున్న వైన్ షాప్ ఏర్పాటు చేయలేదు కానీ ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తుందని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. కల్లకల్, టి జి ఐ ఐ సి పారిశ్రామిక వాడలో వైన్ షాప్ ఏర్పాటు చేస్తే పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఇబ్బందులు కలగావా వైన్ షాప్ ఏర్పాటు చేస్తే పరిశ్రమలలో పనిచేసే కార్మికులు మందు బాబులుగా మారతారా వైన్ షాప్ ఏర్పాటుతో పరిశ్రమలలో చోరీలకు పాల్పడి మద్యం కు బానిసలుగా మారి మందు బాబులకు అడ్డగా మారనున్నదా పారిశ్రామిక ప్రాంతం అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ప్రభుత్వం చర్యలు చేపట్టి పారిశ్రామికవాడలో వైన్ షాప్ ఏర్పాటు చేయొద్దని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అధికారులకు సెలవాయే.. అక్రమార్కులకు వేళాయె..!







**నర్సాపూర్ నవంబరు 23 (ప్రజాజ్యోతి)** మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక దందా జోరుగా సాగుతుంది. వాగులు, వంకలు అనే తేడా లేమి లేకుండా అక్రమ సంపాదన ధ్యేయంగా ఇసుకను అందిన కాడికి దండుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులకు ఆదివారం సెలవు దినం కావడంతో.. ఇసుకాసురులకు అక్రమ దందాకు సమయం ఆసన్నమవుతుంది. మండల పరిధిలోని రెడ్డిపల్లి, మంతూర్, ఖాజీపేట సరిహద్దు ప్రాంతాల్లోని కాళేశ్వరం ప్యాకేజ్ 18, 19ను అక్రమార్కులు అడ్డాగా మార్చుకొని ఇసుక దందాకు తెరలేపుతున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి**


ఇల్లు లేని నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇళ్ల పేరిట' ప్రతి నిరుపేదోడి సొంతింటి కలను నెరవేరుస్తుంది. కాగా ప్రభుత్వం ప్రతి సామాన్యుడుకి అతి చౌక ధరకే ఇసుకను అందిస్తూ మరింత చేయూతగా నిలుస్తుంది. కానీ అక్రమార్కులు ప్రకృతిలో సహజంగా లభించే వనరు(ఇసుక)ను పోగుచేసి కృత్రిమంగా తయారు(ఫిల్టర్) చేసి సుమారు 5500 చొప్పున వికయిస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

**మూడు పూలు, ఆరు కాయలుగా.. దందా**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో ఇసుకకు డిమాండ్ రెట్టింపు అయింది. దీన్ని ఆసరాగా చేసుకొని ఇసుకసురులు సహజ వనరులను తోడేసి ఇసుక డంపులుగా ఏర్పాటు చేసుకుని లబ్ధిదారులకు అధిక రేటుతో విక్రయిస్తున్నారు. ట్రాక్టరు ఇసుకను స్థానికంగా 5000గా, ఇతర గ్రామాలకు దూరాన్ని బట్టి 6 నుండి 6500 వరకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా రోజుకు రెండు నుండి మూడు ట్రిప్పులకు పైగా అక్రమ ఇసుకను తరలిస్తూ వారి వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా దందాను కొనసాగిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా గమనించి అక్రమ ఇసుక దందాను అరికట్టాలని స్థానికులు, ప్రజలు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**కొండాపూర్ ప్రజా జ్యోతి** తోగర్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డైరెక్టర్ శివరాజ్ కూతురు వివాహానికి ఎమ్మెల్యే చింతా హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు విట్టల్, మాజీ జడ్పిటిసి పాండురంగం, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కొత్త కాపు శ్రీధర్ రెడ్డి, తొగర్పల్లి గ్రామ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి,కృష్ణ, అరుణ్ కుమార్,ప్రశాంత్,మాజీ ఉ పసర్పంచ్ బొడ్డు జలంధర్,ఉమ్మనుల రాములు, తదితరులు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. నర్సాపూర్ పట్టణానికి చెందిన కాశెట్టి సంతోష్ కుమార్ (44) గత 20 సంవత్సరాలుగా సంగారెడ్డి జిల్లాలోని ఏంఎంఆర్ ఆస్పత్రిలో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం నాడు రోజు మాదిరిగానే విధులకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఎదురుగా నిర్లక్ష్యంతో అతివేగంగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనము బలంగా ఢీకొట్టింది. దీంతో సంతోష్ కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు హుటాహుటిన ప్రాథమిక వైద్యం కొరకు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం తాను విధులు నిర్వహిస్తున్న ఎంఎన్ఆర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. సంతోష్ కుమార్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## కొండాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పట్నం రాజు

- ఉపాధ్యక్షులుగా హరిజన్ శేఖర్ – ఏగగ్రీవంగా ప్రెస్ క్లబ్ కమిటీ నియామకం
- నూతన ప్రెస్ క్లబ్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి







**కొండాపూర్ ప్రజా జ్యోతి.** కొండాపూర్ మండల పరిధిలో నిత్యం కలంతో పోటీపడి పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ నూతన మండల కమిటీని ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పట్నం రాజును అధ్యక్షుడిగా ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా హెచ్. శేఖర్ ను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా మన్సూర్,వర్కింగ్ ప్రెసిడెంట్ డి. అనంతయ్య, జనరల్ సెక్రటరీగా వి.అనిల్, సహాయ కార్యదర్శులుగా ఎస్. రాజు, పి. శ్యాంప్రసాద్, కోశాధికారిగా జే. భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు, ప్రవీణ్, బాల్రాజ్, రత్నం, అశోక్, సమియోద్దీన్ ఎంపికయ్యారు. నూతన కమిటీని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో మీడియా అత్యంత శక్తివంతమైన ఆయుధం. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం. జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకుంటున్న పథకాలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కొత్త కమిటీ ప్రజా సమస్యలను నిజాయితీతో వెలుగులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సిడిసీ చైర్మన్ రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మాజీ ఎంపీటీసీ కిషన్ మాణిక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, సిపిఎం కార్యదర్శి రాజయ్య, యూత్ అధ్యక్షుడు అశోక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, వినయ్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



**కొండపాక నవంబరు 23 (ప్రజా జ్యోతి ):–**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే ప్రభుత్వ ధ్యేయంగా కృషి చేస్తుందని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కొండపాకలో ఇందిరా మహిళా శక్తి చీరలను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగారావు ,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి



**కొండపాక నవంబరు 23 (ప్రజా జ్యోతి ):–**ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన కొండపాకలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే కొండపాక కు చెందిన చేబర్తి ఆంజనేయులు 58 అనే రైతు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తనకున్న వ్యవసాయ భూమిలో ఇటీవల వరి పంట కోయగా మళ్లీ సాగు చేయడం కోసం పొలంలో రోజు నీళ్లు అందిస్తున్నాడు. ఆదివారం రోజు మాదిరిగా పోలం పనులకు వెళ్లి మోటర్ ఆన్ చేస్తుండగా అనుకోకుండా విద్యుత్ తీగ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కుక్కునూరు బండి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుని కుటుంబాన్ని డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

## చేర్యాల పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**చేర్యాల నవంబర్ 23(ప్రజాజ్యోతి) :** పద్మశాలి సంఘం చేర్యాల పట్టణ కమిటీని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మార్కండేయ స్వామి ఆలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్ష,కార్యదర్శులుగా కొక్కుల సురేందర్,పాము బాలనర్సయ్య, కోశాధికారిగా మలిపెద్ది వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నూతన కమిటీని సంఘం పెద్దలు వీరబత్తిని సత్యనారాయణ, ఆడెపు వెంకయ్య, గోనె హరి, కూరపాటి మధు, కుల సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి అభినదించారు.

## ఎస్టి భవనానికి భూమి పూజ చేసిన టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని సైదాపూర్ తండాలో ఎస్టి కమ్యూనిటీ భవనానికి ఆదివారం టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, ప్రశాంత్ గౌడ్, హాజీ పటేల్, మాజీ సర్పంచ్ వంశీ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, సునీల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, రఘురాం రెడ్డి, పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆర్థిక ఫలితాలు ప్రకటించిన రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్

REMEDIUM LIFECARE

**హైదరాబాద్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ గత సెప్టెంబర్ 30 తో ముగిసిన త్రైమాసికం, అర్ధ సంవత్సరానికి దాని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికంలో ఏకీకృత ఆర్థిక ఫలితాలు బలమైన కార్యాచరణ వేగాన్ని ప్రతిబింబిస్తాయని తెలిపింది. ఈ సందర్భంగా హోల్ టైమ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ మాట్లాడుతూ కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయం రూ. 11,105.82 లక్షలుగా ఉందని, మొత్తం ఆదాయం రూ. 11,431.25 లక్షలకు చేరుకుందన్నారు. ఈ త్రైమాసికంలో పన్నుకు ముందు రూ. 1,043.69 లక్షలు, పన్ను తర్వాత రూ. 862.34 లక్షల లాభం నమోదైనట్లు చెప్పారు. రెమీడియం లైఫ్‌కేర్ ఇటీవల బోర్డులో రాంభజన్ విశ్వకర్మ, విఘ్నేష్ లక్ష్మణ్ గావ్డే నియామకంతో దాని నాయకత్వ నిర్మాణాన్ని బలోపేతం చేసిందన్నారు.

## ఆడపడుచుల ఆత్మగౌరవం కాపాడడానికే ఇందిరమ్మ చీరల పంపిణీ



- మండల పరిధిలోని నాగసముందర్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ,
- కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం
- ప్రతి మహిళకు చీర అందేలా బాధ్యత తీసుకుంటాం
- వికారాబాద్ నియోజకవర్గం మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ లాల్ హమ్మద్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకటేష్

**ధారూర్ నవంబర్ 23( ప్రజా జ్యోతి) :** మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడడానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని వికారాబాద్ నియోజకవర్గం మైనారిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ లాల్ హమ్మద్.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకటేష్ అన్నారు.ఆదివారం నాడు మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచుల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ఇందిరా మహిళా శక్తి పథకంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన చీరలలో నాణ్యత లేవని మహిళలు కట్టుకోలేక పంట పోలాలకు కంచెగా ఉపయోగించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్లలో చేనేత కార్మికుల ద్వారా వారికి ఉపాధి కల్పిస్తూ ఇందిరమ్మ చీరలను తయారు చేసి మహిళలకు ఆత్మగౌరవంగా రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో నిరుపేద ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తూ ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని చెప్పిందే చేసే ప్రభుత్వమని,మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. మహిళ బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుందని,మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.అనంతరం పాదుపు సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.గ్రామంలో ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీర అందే విధంగా బాధ్యత తీసుకుంటామని అన్నారు. గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడంలో ఐకెపి అధికారులు పూర్తి బాధ్యత వహించి ఎలాంటి గందరగోళం లేకుండా, మహిళలకు ఏలాంటి ఇబ్బందులు కాకుండా పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మామిళ్ళ యాదమ్మ, పార్టీ సీనియర్ నాయకులు బి,మల్లరెడ్డి.దొంద్రంపల్లి శ్రీనివాస్.రాజరత్నం.యువ నాయకులు లక్ష్మణ్.జబ్బర్.రాజు. గ్రామ పాదుపు సంఘాల మహిళలు,ఇతర నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అయినెల్లి మాజీ సర్పంచ్ నూతన గృహప్రవేశం

### శుభాకాంక్షలు చెప్పిన జర్నలిస్టులు



**తాండూరు నవంబర్ 23 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం అయినెల్లి గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల స్వప్న జ్యోతి, చంద్రశేఖర్ రెడ్డి(సీనియర్ అడ్వకేట్)ల నూతన గృహప్రవేశం కార్యక్రమంలో తాండూరు మండలానికి చెందిన పలువురు, జర్నలిస్టులు పాల్గొని శుభాకాంక్షలు చెప్పారు. తాండూరు పట్టణం వినాయక హాస్పిటల్ వద్ద నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేశారు. అందులో భాగంగా సత్యనారాయణ వ్రతం ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కుటుంబ సభ్యులు, అభిమానులు, బంధువులు, స్నేహితులు,జర్నలిస్టులు, పాల్గొని మాజీ సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు చెప్పారు.

## పార్టీ సిద్ధాంతాలకు కట్టిబడి ఉన్న నాయకుడు ధారా సింగ్

### – డిసిసి జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు చెప్పిన ప్రవీణ్ కుమార్ గౌడ్



**తాండూరు నవంబర్ 23 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నాయకుడు ధార సింగ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వై ప్రవీణ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. ఎన్నో అత్యున్నత పదవులు స్వీకరించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత సమీపంగా ఉన్నటువంటి నాయకుడు ధారాసింగ్ అని తాండూరు మండలం చెన్ గేష్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వై ప్రవీణ్ కుమార్ గౌడ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో పార్టీ అధిష్టానం ధారాసింగ్ గుర్తించి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి అప్పగించడం చాలా సంతోషకరమని చెప్పారు. గిరిజన సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ అంటే దైవంగా భావించే వ్యక్తి అని చెప్పారు. సరైన సమయంలో సరైన విధంగా అధిష్టానం తీసుకున్న నిర్ణయంతో పార్టీ కి రుణపడి ఉంటామని చెప్పారు.

## ప్రభుత్వ స్థలంలో యధావిధిగా హాస్పటల్, ఠాణా,పార్క్,విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించాలి

- – జిహెచ్ఎంసి క్షేత్రస్థాయి సిబ్బంది ఆస్తి పన్ను వసూళ్ల అవకతవకలపై చర్యలు తీసుకోండి
- – మంత్రి శ్రీధర్ బాబును కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి
- – సానుకూలంగా స్పందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- – మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదివారం సమాచార సాంకేతికత,ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్లు, పరిశ్రమలు & వాణిజ్యం,శాసనసభ వ్యవహారాలు. రంగా రెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ కోహెడకు అనంతరం బాట సింగారం తరలించి ఇక్కడి ప్రభుత్వ స్థలంలో టీమ్స్ పేరిట 28 అంతస్థుల మల్టీ స్పెషాలిటీ ప్రభుత్వ హాస్పిటల్ నిర్మించేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ భూమి పూజ చేయడం జరిగిందని గుర్తు చేశారు.అప్పుడు తాను చొరవ తీసుకొని హాస్పిటల్ సమీపంలోనే వెయ్యి చదరపు గజాల స్థలంలో పోలీస్ స్టేషన్ కోసం కేటాయించాలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించి మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే హాస్పిటల్‌కు అనుసంధానంగా ఠాణ బిల్డింగ్, పార్క్, విద్యుత్ సబ్ స్టేషన్ కోసం స్థలం కేటాయించారు.

హాస్పిటల్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించడం జరిగింది అని అన్నారు.కానీ ప్రస్తుత ప్రభుత్వం 14 అంతస్థులకు పరిమితి చేయడంతో పాటు పోలీస్ స్టేషన్,పార్క్,విద్యుత్ స్టేషన్ కోసం కేటాయించిన భూమి ఇచ్చే అవకాశం లేదని ఇవ్వలేమని తెలిసింది.భవిష్యత్ నందు మంచినీరు,విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలి అంటే అట్టి భూమిలో మళ్ళీ యధాతధంగా నిర్మాణలు చేపట్టాలని సుధీర్ రెడ్డి మంత్రిని కోరడం జరిగింది. అలాగే జీ.హెచ్.ఎం.సీ.ఆస్తిపన్ను అవకతవకలపై తక్షణ చర్య కోసం అభ్యర్ధన చేయడం జరిగింది.

దానిలో భాగంగా కొంతమంది జీ.హెచ్.ఏం.సీ.క్షేత్ర స్థాయి సిబ్బంది,పన్ను తనిఖీదారులు ఆస్తి పన్ను వసూలులో జరుగుతున్న కొన్ని తీవ్రమైన అవకతవకలను వారి దృష్టికి తీసుకోచ్చారు. కొందరు ప్రజలకు అనవసరమైన ఇబ్బందులను కలిగిస్తున్నారు అని వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా జీ.హెచ్.ఎం.సీ.సిబ్బంది గత మూడు సంవత్సరాలుగా ఆస్తి పన్ను బకాయిలను వసూలు చేస్తున్నారని అన్నారు. చాలా సందర్భాలలో అదనంగా రెండు సంవత్సరాల బకాయిలను నగదు రూపంలో డిమాండ్ చేస్తున్నారు.ఫలితంగా అవినీతికి పాల్పడే అవకాశం ఉందన్నారు. సాధారణ కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తుం దని. ఇంక భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారిత పన్ను స్లాబ్ వర్గీకరణ మూడు వర్గాలుగా తప్పు అని నిరూపించ బడుతోంది. ఈ వ్యత్యాసాల కారణంగా చాలా మంది నివాసితులకు తప్పు లేదా పెంచిన పన్ను నోటీసులు అందాయి.ప్రామాణిక విధానాన్ని అనుసరించి చట్టవిరుద్ధమైన డిమాండ్లతో భారం పడుతున్నారు.ఇది వ్యవస్థపై అపనమ్మకాన్ని సృష్టిస్తోంది.ఈ క్రమరహిత పద్ధతులు అనేక ప్రాంతాలలో విస్తృతమైన ఫిర్యాదులకు దారితీశాయి.కావున తమరు జోక్యం చేసుకొవలని కోరడం జరుగుతుంది అని అన్నారు.

అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ హాస్పిటల్ ప్రాంగణంలో రద్దు అయిన వాటి వివరాల కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడడం జరిగింది.

సాధ్యాసాధ్యాలు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే జీ.హెచ్.ఏం.సీ.టాక్స్ విషయంలో అధికారులతో చర్చించి ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అందుకు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి,సామ తిరుమల రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి,తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, టంగుటూరి నాగరాజు,జక్కిడి రఘువీర్ రెడ్డి, నాగలక్ష్మి, యాదగిరి ముదిరాజ్, జయశ్రీ,గట్టు శ్రీను, రమణారెడ్డి, వెంకటేష్, లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## నాటు వైద్యంతో రోగాలు నయం!



- సంతోషం వ్యక్తం చేస్తున్న పేద ప్రజలు
- నేను చేస్తున్న వైద్యం ఎంతో సంతోషాన్నిస్తుంది
- పూజారి మాణిక్యమ్మ

**తాండూరు నవంబర్ 23 ప్రజాజ్యోతి :** అత్యాధునిక కాలంలో ఎన్నో కార్పొరేటు ఆసుపత్రిలో లక్షలు ఖర్చుపెట్టి చూపించుకున్న రోగాలు సైతం ఈ నాటువైద్యంతో నయమవుతాయని పూజారి మణికమ్మ చెప్పారు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా చించోలి తాలూకా కల్లూరు గ్రామంలో ఉన్న ఈమె ఎన్నో రోజులుగా నయం కానీ రోగాలు సైతం నాటువైద్యం వాడుతున్న అనేక మందికి రోగులు నయం అయ్యాయని చెప్పారు. ఆదివారం రోజు మాత్రమే ఈ నాటువైద్యం రోగులకు అందిస్తామని ఆమె చెప్పారు. ముఖ్యంగా పిస్తుల, క్యాన్సర్ గడ్డలు,దురద, దద్దుర్లు, వంటి రోగాలతో పాటు అనేక దీర్ఘకాలిక రోగాలు సైతం కేవలం రూ 200 రూపాయల ఖర్చుతో నయం కావడంతో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అనేక మంది గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య



**యాలాల్ నవంబర్ 23 ప్రజాజ్యోతి :** ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాలాల మండల పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని అగ్గనూరు గ్రామానికి చెందిన సమీర్ ఖాన్ అదే గ్రామానికి చెందిన అరుణ్ గౌడ్ తో శనివారం సాయంత్రం 4-30 నిమిషాల సమయంలో గ్రామానికి సమీపంలో ఉన్న నాగుల కుంట వద్ద ఇరువురు ఘర్షణ పడ్డారు. సమీర్ ఖాన్ వద్ద ఉన్న బైక్ ని అరుణ్ కుమార్ తీసుకువెళ్లగా తనకు అవమానం జరిగిందని సమీర్ ఖాన్ బాధపడుతూ ఇంటికి వెళ్లిన తర్వాత మనస్థాపాన్ని గురై ఆదివారం ఉదయం 9-30 నిమిషాల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకోగా మృతుని తల్లి, చిన్నాన్న విషయాన్ని గమనించి తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు.

## హయత్ నగర్ సైదా పైల్స్ క్లినిక్ నిర్వాహకుడు సాహిల్ పై చర్య తీసుకోండి

- విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించి తన కుమారుడి మృతికి కారణమంటూ ఆరోపణ
- హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు

**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** పైల్స్ వ్యాధి చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్తే వైద్య చికిత్సలో నిర్లక్ష్యం ప్రదర్శించి తన కుమారుడి మృతికి కారణమైన హయత్ నగర్ సైదా పైల్స్ క్లినిక్ నిర్వాహకుడిపై తగు చర్యలు తీసుకోవాలంటూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేశారు.హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ అందించిన వివరాల మేరకు మేడ్చల్ జిల్లా మల్లాపూర్ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన చెందిన చెమ్మ శ్రీను కుమారుడు చెమ్మ రవితేజ(17)ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు.అతడు కొద్ది కాలంగా పైల్స్ వ్యాధితో బాధపడుతున్నాడు.

రవితేజ తల్లిదండ్రులు పైల్స్ చికిత్స కోసం ఈనెల 11న హయత్ నగర్ లోని సైదా పైల్స్ క్లినిక్ తీసుకువచ్చారు.అక్కడ సాహిల్ అతడిని పరీక్షించి శస్త్ర చికిత్స చేయాలని ఏదైనా సమస్య తలెత్తితే తిరిగి రావాలని సూచించాడు.ఆ రాత్రి అక్కడే ఉన్న వారు మనుసటి రోజు ఇంటికి వెళ్ళిపోయారు. అనంతరం తమ కుమారుడు తీవ్ర రక్తస్రావంతో బాధపడుతుం డడంతో మరుసటి రోజు తిరిగి ఆసుపత్రికి చేరుకున్నారు. ఆ రోజు నుండి ప్రతిరోజు ఉదయం ఆసుపత్రికి తీసుకురావడం తిరిగి సాయంత్రం వాళ్ల ఊరికి వెళ్లిపోవడం జరుగుతుంది.

ఈ క్రమంలో ఈ నెల 21న రవితేజకు తీవ్రంగా జ్వరం రావడంతో తిరిగి ఆసుపత్రికి తీసుకువచ్చారు.అతని పరీక్షించిన డాక్టర్ పరిస్థితి విషమంగా ఉందని చైతన్యపురి లోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చైతన్యపురిలోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారు.అక్కడ కొద్ది రోజులు చికిత్స తీసుకుని అనంతరం ఎల్‌బి నగర్ లోని రష్ కేర్ ఆస్పత్రికి తరలించారు. ఈ నెల 22న పరిస్థితి విషమంగా ఉందంటూ పెద్ద ఆసుపత్రికి తరలించాలంటూ సూచించడంతో నిమ్స్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ రవితేజను పరీక్షించిన వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లుగా తెలిపారు.వైద్య చికిత్సలో నిర్లక్ష్యం ప్రదర్శించి తమ కుమారుడి మృతికి కారణమైన హయత్ నగర్ సైదా పైల్స్ క్లినిక్ నిర్వాహకుడు సాహిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ రవితేజ తల్లిదండ్రులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగరాజ్ గౌడ్ తెలిపారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నేడు పాదయాత్ర

### పాల్గొనున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**పరిగి, నవంబర్ 23 (ప్రజాజ్యోతి):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా పాదయాత్రను నిర్వహిస్తోంది. ఈ రోజు ఉదయం 9 గంటలకు జాతీయ జెండాలతో ప్రారంభమయ్యే ఈ పాదయాత్రలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనున్నట్లు ఉత్సవాల జిల్లా కన్వీనర్ వేముల పెంటయ్య గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయవాదులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, వ్యాపారవేత్తలు, క్రీడాకారులు, విద్యార్థులుఃకుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది

### – ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
### – ఇన్ముల్ నార్వలో విజయ్ చంద్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం





**నందిగామ, నవంబర్ 23(ప్రజాజ్యోతి) :** ప్రజల ఆరోగ్యం బాగుంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ప్రజల ఆరోగ్య పరిరక్షణ కొరకు గ్రామీణ ప్రాంతంలో హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నార్వ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విజయ్ చంద్ర హాస్పిటల్ ప్రారంభోత్సవం లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన పారదర్శకమైన వైద్య అందించాలని యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజయ్ నాయక్,బీఆర్ఎస్ నాయకులు %ఉ%.గోపాల్ నాయక్,శ్యామ్ రెడ్డి, శివ చారి,పెంటోన్నోల్ల గణేష్,సతీష్ గుప్త,డీలర్ కుమార్,రమేష్ యాదవ్, బాలరాజ్, మల్లేష్, రవి ముదిరాజ్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా గుణంతో వైద్య సేవలు అందించాలి

### – మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
### – ఇన్ముల్ నర్వ గ్రామంలో విజయచంద్ర ఆసుపత్రి ప్రారంభోత్సవం




**నందిగామ, నవంబర్ 23(ప్రజాజ్యోతి) :** మనుషుల ప్రాణాన్ని రక్షించేది వైద్యుడు మాత్రమే అని అలాంటి వైద్యరంగాన్ని ఎంచుకొని పదిమంది ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చిన విజయచంద్ర ఆసుపత్రి యాజమాన్యాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభినందించారు. ఆదివారం కొత్తూర్ మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన విజయచంద్ర ఆసుపత్రిని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చికిత్స కోసం వచ్చేవారికి నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు. సేవా గుణంతో వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంటనోళ్ళ యాదగిరి, శ్రీనివాస్ యాదవ్, శ్రీరాములు, గోపాల్ నాయక్, వినోద్, గోపి, జంగయ్య, కుమార్, నరసింహా, బ్రహ్మాచారి, సతీష్ గుప్తా, శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీను, శంకర్ నాయక్ తదితరులు మరియు ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

## 'రన్ థాన్-2025'ను నిర్వహించిన ఎక్స్.ఎల్.ఆర్.ఐ

### – హైదరాబాద్‌లో అతిపెద్ద కార్పొరేట్ రన్నింగ్ ఈవెంట్



**హైదరాబాద్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి) :** డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా, ఎక్స్.ఎల్.ఆర్.ఐ హైదరాబాద్‌లో అతిపెద్ద కార్పొరేట్ రన్నింగ్ ఈవెంట్‌లలో ఒకటైన ఎక్స్ ఎల్ 'రన్ థాన్-2025'ను నిర్వహించింది. ఈ పరుగును ఎక్స్.ఎల్.ఆర్.ఐ పూర్వ విద్యార్థి (1988 బ్యాచ్), 70కి పైగా అంతర్జాతీయ మారథాన్‌లలో అనుభవజ్ఞుడైన డాక్టర్ హరి హరన్, ఎక్స్.ఎల్.ఆర్.ఐ గ్లోబల్ ప్రెసిడెంట్ రణవీర్ సినా అలుమ్ని అసోసియేషన్ తో కలిసి ప్రారంభించారు. ఈ పరుగు ద్వారా వచ్చే ఆదాయం పేద వ్యక్తుల కోసం ఉచిత విద్యా కార్యక్రమాలకు మద్దతు ఇస్తుందని అన్నారు. గత సంవత్సరం నుండి దేశ వ్యాప్తంగా నిర్వహించిన పది రన్ థాన్‌లలో తాము చూసిన అత్యధిక భాగస్వామ్యం ఇదేనని, హైదరాబాద్ రన్నర్ల శక్తిని, ఎక్స్.ఎల్.ఆర్.ఐ అలుమ్ని యొక్క హైదరాబాద్ చాప్టర్ నాయకత్వాన్ని రణవీర్ సినా ప్రశంసించారు. ఇలాంటి ఈవెంట్స్ ద్వారా కార్పొరేట్, ప్రజా చేరువలో హైదరాబాద్ చాప్టర్ కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూనే ఉందని తెలిపారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

### – చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
### – ఊరెళ్ళ వార్డులో నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చేవెళ్ల నవంబర్ 23(ప్రజా జ్యోతి) :** ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ళ వార్డులో ఏర్పుల ఉష అశోక్ కు ప్రభుత్వం తరఫున ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఇంటి స్థలాలు ఉన్నవారందరికీ మొదట విడతలో ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ఊరెళ్ళ గ్రామం మాజీ సర్పంచ్ జహంగీర్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, పడాల ప్రభాకర్, శివకుమార్ గుప్తా, నడిమొల్ల శంకర్, సతీష్, నాలోల్ల యాదగిరి, సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, యాదయ్య, మాల దేవేందర్, రంగయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ రక్షణ క్రమశిక్షణ.ఏకాగ్రతకు కరాటే ఎంతో ఉపయోగపడుతుంది

### – ధారూర్ ఎస్ఐ. రాఘవేందర్





**ధారూర్ నవంబర్ 23( ప్రజా జ్యోతి) :** అత్యవసర పరిస్థితులలో మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని బాలికలకు మహిళలకు కరాటే చాలా అవసరం పడుతుందని కరాటే శారీరక మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడు తుందని ఆత్మరక్షణతోపాటు క్రమశిక్షణ ఏకాగ్రత ఆత్మవిశ్వాసం శారీరక దృఢ త్వాన్ని పెంపొందిస్తుందని శరీరాన్ని బలోపేతం చేయడంతో పాటు ఓర్పును పెంచి మానసిక ప్రశాంతతను అందిస్తుందని చదువుతో పాటు కరాటే ఎంతో ఉపయోగపడు తుందని ధారూర్ ఎస్ఐ.రాఘవేందర్ అన్నారు. మండల కేంద్రంలోని జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్‌ను నిర్వాహకులు మాస్టర్ మధు స్థానిక ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధారూర్ ఎస్ఐ రాఘవేందర్. పాల్గొని మాట్లాడుతూ.....చదువుతో పాటు కరాటే ముఖ్యంగా బాలికలకు ఎంతగానో ఉపయోగపడుతుందని దీనికి కృషి చేస్తున్న కరాటే మాస్టర్ మధుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధారూర్ గ్రామ మాజీ సర్పంచ్ చంద్రమౌళి. సీనియర్ మాస్టర్లు శేఖర్ గౌడ్.నజీముద్దీన్.ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 23,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలో శ్రీ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత వర్ష వేడుకలు సత్యసాయి మందిరం జగిత్యాల లో పాల్గొని సత్య సాయి బాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సత్య





సాయి సేవా సమితి జగిత్యాల ఆద్వర్యం లో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వీల్ చైర్స్,నిరుపేద విద్యార్థులకు సైకిల్ లను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ బోడ్ల జగదీష్ ,సత్య సాయి సేవా సమితి సభ్యులు సాయిరాం రాజు భాస్కర్ భూషణం నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల టౌన్,నవంబర్ 23,ప్రజాజ్యోతి జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సెర్ప్ ఆద్వర్యం లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో ప్రారంభించి మహిళలకు చీరలను పంపిణీ చేసిన ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,





జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,డిఆర్డిఓ రఘువరన్ జిల్లా సమైక్య కార్యదర్శి అమనీ,జిల్లా అధికారులు,స్వయం సహాయక సంఘాలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల టౌన్,నవంబర్ 23,ప్రజాజ్యోతి జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సెర్ప్ ఆద్వర్యం లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలో ప్రారంభించి మహిళలకు చీరలను పంపిణీ చేసిన ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య



ప్రసాద్. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్,డిఆర్డిఓ రఘువరన్ జిల్లా సమైక్య కార్యదర్శి అమనీ,జిల్లా అధికారులు,స్వయం సహాయక సంఘాలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## నూకపెల్లి సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా మూల నక్షత్రం పూజలు


జగిత్యాలఅర్బన్,నవంబర్23,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణము సమీపంలోని నూకపెల్లి అర్బన్ కాలనిలో గుట్ట పై కోలువై ఉన్న చదువుల తల్లి సరస్వతి దేవి ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారికి ఉదయం 6 గం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు తదుపరి ఉదయం9 గం లకు హెూమం నిర్వహించారు ఉదయం 10 గం ల నుండి చిన్నపిల్లలకు




అక్షరాబ్యాసాలు,అన్నప్రాసన, ముడుపుల కార్యక్రమంలను నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు మధ్యాహ్నం 12 గం లకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో 500 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాలన్నీ ఆలయ అర్చకులు శ్రీ కేతిరాజు లక్ష్మీ నర్సింహారాజు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఫారెస్ట్ భూమి చదును వడ్లు ఆరబోసిన రైతులకి నోటీసులు..

మల్లాపూర్ నవంబర్ 23,ప్రజాజ్యోతి: మల్లాపూర్ మండల కేంద్రంలో వడ్లు,మక్కలు రోడ్లపై ఆరబెట్టడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక నాయకులు ప్రత్యామ్నాయ మార్గం చూపేందుకు ముందుకొచ్చారు. దుబ్బగట్టు పరిసరాల్లోని రిజర్వ్ ఫారెస్ట్ భూమిని చదును చేయడంతో రైతులు అక్కడే వడ్లు ఆరబోసారు. అయితే ఈ విషయం ఫారెస్ట్ శాఖ దృష్టికి వెళ్లడంతో రిజర్వ్ ఫారెస్ట్ హద్దులో ఎలాంటి సాగు పనులు,వడ్లు ఆరబెట్టే కార్యకలాపాలు చేయరాదన్న నిబంధనలు ఉల్లంఘించారన్న కారణంతో ముగ్గురు రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. మూడు రోజులలోగా వడ్లను తొలగించాలని, లేదంటే



తదుపరి చర్యలు ఉంటాయని హెచ్చరించినట్టు తెలిసింది. ఈ పరిణామంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. చదును చేసిన ఫారెస్ట్ ప్రాంతంలో మిగతా రైతులు కూడా వడ్లు ఆరబెట్టుకోవాలా? లేక పూర్తిగా ఆపేయాలా? అన్న విషయంలో మండల నాయకులు ఏకాభిప్రాయానికి వస్తారో లేదో అనే విధానం తీసుకునే నిర్ణయం పై రైతుల ఆసక్తి నిలిచింది. ఈ విషయమై రైతులకు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి స్థలాన్ని ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు విఫలమైనట్లుగానే తెలుస్తుంది. నిర్వాహకుల నిర్లక్ష్యానికి ఆదివారం రైతులకి నోటీసులు వచ్చాయాని మండలంలో చర్చనీయాంశంగా మారింది

## పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన అధికారులు

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి నవంబర్ – 23( ప్రజా జ్యోతి ) పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన అండ్ క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రాందాస్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా



పుట్టపర్తి సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో పందుల వీరవిహారం

ముస్తాబాద్,నవంబర్ 23 ( ప్రజా జ్యోతి): ముస్తాబాద్ మండలంలోని పలు వీధుల్లో పందుల బీభత్సం రోజురోజుకూ పెరుగుతోంది. పట్టణంలో అనేక ప్రాంతాల్లో పందులు వెలుగులోకి వస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా మార్కెట్ ప్రాంతం, బస్‌స్టాండ్ పరిసరాలు, పాతవీధి దగ్గర పందుల సంచారం ఎక్కువగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పందుల వీరవిహారం కారణంగా చిన్నారులు, వృద్ధులు రహదారులపై నడిచేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారు. పందులు చెత్త కుప్పల వద్దే కాకుండా ఇళ్ల ముందు వరకూ చేరుతుండటం ప్రజారోగ్యానికి ముప్పుగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. పందుల దాడులకు గురై గాయపడిన ఘటనలు కూడా ఇంతకుముందు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. పట్టణంలోని చెత్త నిర్వహణ సరిగా లేకపోవడం, వీధుల పరిశుభ్రత లోపించడం సమస్యను మరింత తీవ్రం చేసిందని నివాసితులు మండిపడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని పందులను పట్టించాలంటూ ప్రజలు కోరుతున్నారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురాకపోతే భారీ ప్రమాదాలు సంభవించే అవకాశముందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## కొండాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం

ముస్తాబాద్,నవంబర్ 23 ( ప్రజా జ్యోతి ): కొండాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం లోభాగంగా మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ చీరలను అందుకున్న మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, గత ప్రభుత్వ కాలంలో అందించిన చీరలు నాణ్యతలో లోపాలతో ఉండేవని, అయితే ప్రస్తుత ప్రభుత్వం మహిళల అవసరాలను అర్థం చేసుకొని మంచి నాణ్యతతో చీరలను పంపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గంత రాజు, ఎంసీ డైరెక్టర్



క్యారం రాజు, మాజీ సర్పంచ్ యారటి కరుణాకర్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బంధుగుల దేవరెడ్డి, వంగ మోహన్ రెడ్డి, యారటి భరత్, మైపాల్, భవిత తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఇరుగురాళ్ల రవీందర్ మృతి

సుల్తానాబాద్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం రెబల్దేవ్‌పల్లి గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల రవీందర్(38) ఆర్థిక సమస్యలు ముదరడంతో ఆత్మహత్యకు దిగిన ఘటన గ్రామాన్ని విషాదంలో ముంచింది. కుటుంబాన్ని పోషించడానికి కూలి పనులు చేస్తూ వచ్చిన ఆదాయం సరిపోకపోవడం, అప్పులు పెరగడం, వాటి వల్ల మానసిక ఒత్తిడి అధికమవడంతో రవీందర్ తీవ్ర నిరాశకు గురైనట్లు బంధువులు తెలిపారు. ఈ నేపథ్యంలో నవంబర్ 11న పురుగుల మందు సేవించడంతో ఆయన పరిస్థితి విషమించింది. వెంటనే బంధువులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కొరకు కరీంనగర్‌లోని సాయి కృష్ణ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మూడు రోజులు చికిత్స పొందిన అనంతరం పరిస్థితి సంక్లిష్టంగా మారడంతో హైదరాబాదులోని నిమ్స్‌కు పంపి చికిత్స అందించారు. దాదాపు 12 రోజుల పాటు వైద్యపరమైన ప్రయత్నాలు జరిగినప్పటికీ, శనివారం రాత్రి రవీందర్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.
నిరుపేద కుటుంబానికి చెందిన ఇరుగురాళ్ల రవీందర్ మరణంతో భార్య, ఇద్దరు చిన్నారులు ఆర్థికంగా, భావోద్వేగంగా దారుణ స్థితిలో మిగిలారు. జీవనాధారాన్ని



కోల్పోయిన ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు, బంధువులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహిళా శక్తి చీరల పంపిణీ

తంగళ్ళపల్లి నవంబర్ 23: (ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మహిళలు శక్తి స్వరూపులు, ఎన్ని సమస్యలు ఉన్నా వాటిని ఎదుర్కొంటు స్వయం సహాయక సంఘాల ద్వారా సంఘటితమై ప్రభుత్వ సహకారంతో వ్యాపార రంగంలో కూడా రానిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం మధుకర్



అన్నారు .ప్రజా ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు, సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొంపల్లి శ్యామ్ తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యుల అధ్వర్యంలో గడ్డం రచన, ఏళ్ల సుజాత, కూచన రేఖ, తుమ్మ పద్మ, వివో సామల లాస్య, మహిళా సంఘం అధ్యక్షురాలతో పాటు, మహిళా పొదుపు సంఘ సభ్యులు పాల్గొని ప్రజా ప్రభుత్వానికి పొదుపు సంఘాల మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

చొప్పదండి, నవంబర్ 23(ప్రజా జ్యోతి): చొప్పదండి మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం స్వేరోస్ నెట్వర్క్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్విట్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి కల్లేపల్లి అరవింద్ మాట్లాడుతూ స్వేరోస్ నెట్వర్క్ కు రూపకల్పన చేసిన ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని ప్రతిజ్ఞ దివస్ గా పిలుచుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏవైఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు కనకం శ్రీనివాస్, మాచర్ల రోహిత్ ,కల్లేపల్లి రిషి ,ఆది, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నెగూడెంలో సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డి ఆర్ డి ఓ రఘువరన్





మేడిపల్లి నవంబర్ 23 ప్రజా జ్యోతి భీమారం మండలంలోని మన్నెగూడెం లో ఆదివారం సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మార్కెటింగ్ పుస్తకాలు , టాబ్ డేటా ఎంట్రీ ,ఫార్మర్ పేమెంట్ వివరాలు వెరిఫై చేశారు. కొనుగోలు వేగం పెంచి తొందరగా పూర్తి చేయాలని కమిటి సభ్యులకు తెల్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ పీ ఎం ఏ ఆర్ శంకర్,సీసీలు రత్నాకర్,శ్రీనివాస్,విద్యాసాగర్,వి ఓ ఏ కమిటీ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

## నూతన డీసీసీ అధ్యక్షున్ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొడిమ్యాల,నవంబర్ 23,(ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతడుపుల జలందర్, గోల్కొండ రాజు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల టౌన్, నవంబర్23,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణములో ని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025 నవంబర్ 23 ఆదివారం (భానువాసరే మార్గశిర మాసం శుక్ల పక్షం తదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి



దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య భగవానుని విశిష్టత ను ఆలయ అర్చకులు నరేష్ వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము ఆయుష్మానుభవం, విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. మూల నక్షత్ర పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ల రాజన్న,వోడ్నాల శ్రీనివాస్,ఎల్లమెల్లి ,బాలే వెంకటేశ్వర్లు,మదన్, మురళి లక్ష్మి, నారయణ, రాజశేఖర్ సౌజన్య, గట్ల రాం ప్రసాద్,అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడిగా మేడిపల్లి సత్యం నియామకం పట్ల సంబరాలు

చొప్పదండి, నవంబర్ 23(ప్రజా జ్యోతి): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నియమితులైన సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే క్రమంలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో మేడిపల్లి సత్యంకు అవకాశం కల్పించారన్నారు. చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ పట్ల



ఇష్టంతో అంచలంచెలుగా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ జిల్లాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారని, చొప్పదండి నియోజకవర్గంలో పార్టీని తిరుగులేని స్థాయిలో ఉంచడమే కాకుండా శాసనసభ్యుడిగా ఘన విజయం సాధించారన్నారు. మేడిపల్లి సత్యం నాయకత్వంలో జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతామని, దమ్మున్న యువ నాయకుడిని జిల్లా బాస్ గా ఎంపిక చేసినందుకు అధిష్టానానికి మండల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జీవితం సేవకు స్పూర్తిదాయకం కమాండెంట్ పెదబాబు

సత్తుపల్లి నవంబర్23(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల15వ బెటాలియన్ లో సత్యసాయి శతవర్ష దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెటాలియన్ కమాండెంట్ పెదబాబు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్యసాయి బాబా జీవితం స్పూర్తిదాయకమని, ఎంతోమంది నిరుపేదలకు సేవా



కార్యక్రమాలు ద్వారా ఎన్నో మౌలిక వసతులు కల్పించారని, ఎందరో విద్య దానం చేశారని, ఆయన సేవలు అమోఘమని కొనియాడారు. ప్రపంచ దేశాలే ఆయన సేవకు ఫిదా అయ్యారని తెలిపారు. అనేకమందికి సేవలందించిన సాయిబాబా స్పూర్తితో సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆయన బోధనల స్పూర్తితో ప్రేమ మార్గంలో పయనించాలని పేర్కొన్నారు.మానవసేవే,మాధవసేవ గా భావించి ప్రేమ, కరుణ, సేవా,సత్యం, ధర్మం, శాంతి , అహింస వంటి మానవ విలువలను ఆచరిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని కొని ఆడారు. అనేకమందికి ఆయన ఆరాధ్య దైవం కావడం విశేషమని కొనియాడారు. 100వ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ దళాధిపతి పి.వేణుగోపాల్ రెడ్డి మరియు అర్ ఐ లు, ఆర్ ఎస్. ఐ లు , సిబ్బంది పాల్గొన్నారు.

## సరళ మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి

సత్తుపల్లి నవంబర్23(ప్రజా జ్యోతి) సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి ఆత్మీయులు గొట్టిపల్ల భాస్కర్ రావు వారి సతీమణి సరళ శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందినారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే



రాగమయి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,ప్రసాద్, చింతలపాటి సత్యనారాయణ, గిరి,తోట సుజలా రాణి, యూనిస్ తదితరులు ఉన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.

కారేపల్లి, నవంబర్ 23, ప్రజా జ్యోతి : సింగరేణి మండల పరిధిలోని గుంపెళ్లగూడెం గ్రామానికి చెందిన తిప్పారపు వీరబాబు-రమాదేవి ల కుమార్తె ఐశ్వర్య-



అవినాష్ ల వివాహ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట అజ్మీర వీరన్న, మంద రాము,చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఎర్రబెల్లి రాము, పాటమ్మ నాగేంద్రబాబు,అందే స్వామి తదితరులు ఉన్నారు.

## ఇందిరా మహిళా శక్తి" చీరల పంపిణీ.

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ.**

పాల్వంచ(టౌన్), నవంబర్ 23,(ప్రజా జ్యోతి):( గామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఇందిరా మహిళా శక్తి %-% మహిళల ఉన్నతి, తెలంగాణ ప్రగతి" కార్యక్రమం భాగంగా,18 ఏళ్ల పైబడిన మహిళలకు ఏకరూప చీరల పంపిణీ ఈ రోజు(సోమవారం) జరుగనుంది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబశివ హాజరవుతారు.మండల స్థాయి పంపిణీ కార్యక్రమం నవంబర్ 24,2025 నాడు సాయంత్రం 3 గంటలకు,పాల్వంచ మున్సిపల్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించబడుతుంది.
ఈ కార్యక్రమానికి మహిళా సమాఖ్య సభ్యులందరూ,మండల స్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు, అలాగే ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సెర్ప్ కిన్నెరమండల మహిళా సమాఖ్య, పాల్వంచ (రూరల్) మండలం విజ్ఞప్తి చేసారు.

# లేబర్ కొడులను రద్దు చేయాలి.

**ధారావత్ సక్రు నాయక్.**




కారేపల్లి, నవంబర్ 23, ప్రజా జ్యోతి: మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, టి యు సిఐ కారేపల్లి కామేపల్లి ఏరియా అధ్యక్షులు జోగానాగేశ్వరరావు, ధారావత్ సక్రు డిమాండ్ చేశారు. ఆదివారం సింగరేణి మండలం( టేకులగూడెం గ్రామంలో ) జరిగిన టి యు సి ఐ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల సవరణ పేరుతో హడావుడిగా పెట్టుబడిదారులకు అనుకూలంగా తీసుకొచ్చిన కార్మిక చట్టాల సవరణ జీవోను వెంటనే ఉ పసంహరించుకోవలి, దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం త్యాగాలు ఆందోళనలో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలగర్భంలో కలిసిపోయే విధంగా మోడీ ప్రభుత్వం పూనుకోవటం దుర్మార్గమైన చర్యని వారు అన్నారు ,కార్మిక అగ్ర జ్వాలాలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చిన మోడీ బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడంతోటే కేంద్రంలో ఉన్న కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు వేగవంతం చేశారని వారు విమర్శించారు ,దీనిలో భాగంగానే 29 కార్మిక చట్టాలు రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం ఉ త్తర్వులు జారీ చేయడం దుర్మార్గమైన చర్యని వారు ఆరోపించారు, జారీ చేసిన జీవోలను వెంటనే ఉపసరించుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టి యు సి ఐనాయకులు భూక్య రమేష్, బండారి కోటేష్, భద్రం, కేలోత్ రాజు, దశరథ్, ఏ అనిల్, బొర్ర వీరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి కారేపల్లి కేజీబీవీ పాఠశాల

**ఖాన్ అకాడమీ సదస్సులో పాల్గొన్న ఝాన్సీ సౌజన్య.**

కారేపల్లి, నవంబర్ 23, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ జి. ఝాన్సీ సౌజన్య ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో శనివారం నిర్వహించిన సదస్సుకు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికీ,ప్రపంచస్థాయి విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో స్థాపించబడిన లాభాపేక్ష లేని సంస్థ ఖాన్ అకాడమీ(డిజిటల్ లెర్నింగ్)ఈ విద్యా సంవత్సరం నుండి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో ప్రవేశ పెట్టడం జరిగింది.ఈ పాఠశాలలను అంతర్జాతీయ విద్యను అందించే ఒక ఉన్నత-నాణ్యత విద్యాలయాలుగా రూపొందించడమే కాకుండా, ఇంటర్నేషనల్ బాకలరేట్(%×దీ%), పాఠ్యాంశాలకు అనుగుణంగా, నైతిక విలువలు,నాయకత్వం, సృజనాత్మకత,




విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించడం ఈ సంస్థ ఉద్దేశం.ఈ అకాడమీలో ఆధునిక సౌకర్యాలు,విభిన్న విద్యా కార్యక్రమాలు, రెసిడెన్షియల్ విద్య కూడా అందుబాటులో ఉన్నాయి.అత్యున్నత ప్రమాణాలతో, నిపుణులచే సృష్టించబడిన ఖాన్ అకాడమీ యొక్క విశ్వసనీయమైన పాఠాలు, అభ్యాసాలు, సైన్సును,గణితాన్ని ఆసక్తికరంగా కవర్ చేస్తాయి.వీటన్నింటినీ విద్యార్థులు ఉచితంగా ఉ పయోగించుకోవచ్చు.అయితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కేజీబీవీ లలో గడిచిన ఆరు నెలల కాలంలో ప్రగతి నివేదికను చూడగా మూడు పాఠశాలలు ఎంపిక కాగా అందులో కారేపల్లి కేజీబీవీ రాష్ట్రస్థాయిలో వంద శాతంతో మొదటి స్థానంలో నిలిచింది.దీంతో ఢిల్లీలో ఏర్పాటు చేసిన సదస్సుకు పాఠశాల స్పెషల్ అధికారిని ఆహ్వానించి సన్మానం చేసి సత్కారం అందజేశారు.

## సింగరేణి మండలంలో ఘనంగా చీరల పంపిణీ కార్యక్రమం.

**పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు.**

కారేపల్లి, నవంబర్ 23, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి, భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలలో ఆదివారం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఆయన సతీమణి లలితల చేతుల మీదుగా ఇందిరమ్మ మహిళా శక్తి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులను ఇందిరా కాంతి మహిళలు ఘనంగా శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు.
అనంతరం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడ్డ తర్వాత మహిళా అభివృద్దే ప్రత్యేక ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో గత ప్రభుత్వం ఇచ్చిన చీరల కంటే నాణ్యతతో కూడిన చేనేత చీరలు పంపిణీ చేయడం జరుగుతుంది అలాగనే ఉచిత కరెంటు, ఉ చిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్, మహిళలకు రెండు వేల ఐదు



వందలు జీవనోపాధి కొరకు ఇస్తూ మహిళా అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న మా ప్రభుత్వాన్ని మహిళలందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఏ. రమేష్ ఏపిఎం పి. వెంకటేశ్వర్లు, సిఐ ఎన్. సాగర్, ఎస్సై బి. గోపి, నాయకులుబానోత్ రామ్మూర్తి, మాజీ ఎంపీపీ బానోతు దేవల నాయక్, మాజీ ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరి నందరాజు, సింగరేణి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు సంతోష్ బానోతు హిరాలాల్, గుగులోతు భీముడు, మేదరి రాజా, గుగులోతు కృష్ణవేణి, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- భద్రాచలం లో కరపత్ర ఆవిష్కరణ**

**- సిపిఐ ఎం ల్ మాసలైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేచ్చల రంగారెడ్డి**

భద్రాచలం టౌన్, నవంబర్ 23 (ప్రజాజ్యోతి)
రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని,హామీల అమలుకోసం
నవంబర్ 24న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి ప్రజలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల హామీ తో పాటు అనేక వాగ్దానాలు చేసి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది.రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా డిసెంబర్ 9న సంబరాలు జరుపుకోబోతున్నది సంబరాలు మారుమోగుతాయేమోగాని ప్రజల బతుకులు మాత్రం మారలేదు అని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఇందిరమ్మ ఇల్లు ఆడబిడ్డలకు 2500 రూపాయలు వద్ద పెన్షన్లు 4000 రూపాయలు పెంచటం వికలాంగులకు 3000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచడం రైతు రుణాలు రద్దు ఆటో కార్మికులకు వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12,000 రూపాయల జీవన వృత్తి నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి పంటలకు బోనస్సు సకాలంలో చెల్లించటం వంటి హామీలు అమలు అమలు కాలేదనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇది చాలా అన్యాయం అలాగే ఈ సంవత్సరం అతివరసాలు వల్ల పత్తి వరి మొక్కజొన్న తదితర పంటలు నష్టపోయిన ఈ సమయంలో రైతులకు నష్టపరిహారం



చెల్లించి ఆదుకోకపోగా పంటల బీమాను అమలు చేయలేదని పండిన కొద్దిపాటి పంటలను కొనుగోలు చేయుటకు నిబంధనల పేరుతో రైతులను ముప్పు తిప్పలు పెట్టడం దుర్మార్గమనీ ఆయన అన్నారు.ఇట్టి పరిస్థితుల్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ (ప్రజాపంథ )రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 24వ తేదీన కలెటరేట్ల ముందు ధర్నాలు ప్రదర్శనలు జరపమని పిలుపునిచ్చిందని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని నిర్ణయించిందని ఆయన అన్నారు. ఈ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు రైతాంగము అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని.ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని కెచ్చల రంగారెడ్డి పిలుపునిచ్చారు ఈరోజు భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో సిపిఐ ఎంఎల్ మాసలైన్ ( పార్టీ ప్రజాపంథ )పార్టీ ఆఫీసులో ఆ సమస్యపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కేచ్చల కల్పన, డివిజన్ నాయకులు దాసరి సాయన్న, మునిగల శివ ప్రశాంత్, మునిగిల మహేశ్వరి, భాస్కరు, కుమారి, శారద, శాంతక్క, రామ, పిరదోసు, షకీరా ,నసీమా, కృష్ణకుమారి, గౌతము తదితరులు పాల్గొన్నారు.

## తేజావత్ లక్ష్మాకు నివాళులర్పించిన గ్రానైట్ ట్రేడర్స్ అసోసియేషన్ ప్రతినిధులు..

తల్లాడ, నవంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్): ఆర్కే గ్రానైట్ అధినేత తేజావత్ లక్ష్మా ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆయన దశదిన కర్మ ఖమ్మం శ్రీనివాస్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ కిషన్, ఉపాధ్యక్షులు షేక్. నజీర్ పాషా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేసి వారిని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అభయనిచ్చారు. నివాళులర్పించిన వారిలో ఈసీ మెంబర్లు శ్రీకాంత్, దిలీప్, అంజి తదితరులు ఉన్నారు.

## వెంకటాపురం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం, ఆదివారం వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం, జరిగింది, ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ,రాజుపాలెం సొసైటీ



అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి కాంగ్రెస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి , మండల కాంగ్రెస్ నాయకులు, మండల కెమిస్ట్రీ %డ% డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి సి సి రమదేవి, గ్రామ దీపిక వెన్నపూస లక్ష్మి,వెంకటాపురం వి ఓ అధ్యక్షురాలు చెరుకుమల్లి నిర్మల , షేక్ భాగ్యమ్మ, జంగా శివలక్ష్మి మరియు, మేకల రమేష్, కుంపటి రమేష్ ,కుంపటి శ్రీనివాసరావు,, కాటూరి మరియదాసు ,తదితరులు పాల్గొన్నారు

## పాల్వంచలో ఘనంగా స్వేరోస్ ప్రతిజ్ఞ దినోత్సవం

**2కే రన్,కేక్ కటింగ్,అన్నదానంతో వైభవంగా కార్యక్రమం.**

పాల్వంచ( టౌన్),నవంబర్ 23(ప్రజా జ్యోతి): స్వేరోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమ భాగంగా తెల్లవారుజామున 6 గంటలకు దమ్మపేట సెంటర్%-%నటరాజ్ సెంటర్%-%అల్లూరి సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు 2కే రన్ ను స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య జెండా ఊపి ప్రారంభించారు.తర్వాత అంబేద్కర్ సెంటర్లో కేక్ కటింగ్ చేసి ప్రతిజ్ఞ దివాస్




వేడుకలను ఉత్సాహంగా జరిపారు. మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న ఆటో స్టాండ్లో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం విశేషం.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ,
"ప్రతిజ్ఞ దివాస్ అనగా జ్ఞాన యోధులు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా స్వేరోస్ దేశవ్యాప్తంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం ఆనువాయితీ" అని పేర్కొన్నారు.
అలాగే,"ఎవరెస్ట్ నుండి సముద్రగర్భం వరకు విద్యార్థులను తీసుకెళ్లిన మహనీయుడు,పేద పిల్లల భవిష్యత్తును విద్యతో మలిచిన దార్శనికుడు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆశయాలను కొనసాగించడమే మా ధ్యేయం" అని తెలిపారు.స్వేరోస్ ప్రతి సంవత్సరం ఒక కొత్త ప్రతిజ్ఞను తీసుకుని దేశవ్యాప్తంగా అమలు చేస్తారని,
"అక్షరం %-% ఆరోగ్యం %-% ఆర్థికం %-% ఆత్మగౌరవం" అనే స్వేరోస్ సిద్ధాంతాలతో సమానత్వ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తామని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జైభీమ్ రవీందర్,సీనియర్ స్వేరోలు తాళ్లూరి హరిబాబు,ఇసనపల్లి నాగరాజు,జిల్లా జనరల్ సెక్రటరీ రవి కిరణ్,ఉపాధ్యక్షులు వానపాకుల నాగరాజు, లాయర్ అశోక్,శేషు, రామ్నివాస్,సాయిరాం,పుష్ప, లికిత,భావన,త్రివేణి,దీపిక, చందనతో పాటు అనేక మంది స్వేరోలు,ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అభిమానులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేస్తా

మొదటిపేజీ తరువాయి..

వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించడం దేశ అత్యున్నత న్యాయస్థానం అధిపతిగా తన రెండు ప్రాధాన్యతలని అన్నారు. న్యాయమూర్తులు, తీర్పులపై ఆన్‌లైన్ ట్రోలింగ్ తనను ఎప్పుడూ కలవరపెట్టలేదని తెలిపారు. న్యాయమైన విమర్శలు ఎల్లప్పుడూ ఆమోదయోగ్యమైనవని అభిప్రాయపడ్డారు. తన అధికారిక నివాసంలో మీడియా ప్రతినిధులతో ముచ్చటిస్తూ న్యాయవ్యవస్థలోకి పలు అంశాలపై జస్టిస్ సూర్యకాంత్ తన అభిప్రాయాలను పంచుకున్నారు."నా మొదటి, అతి ముఖ్యమైన సవాల్ సుప్రీంకోర్టులోని పెండింగ్ కేసులు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో 90,000కి పైగా పెండింగ్ కేసులు ఉన్నాయి. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులపైనే దృష్టి సారించడమే కాకుండా, హైకోర్టులు, జిల్లా కోర్టులు ఇలా దేశవ్యాప్తంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా పరిష్కరించాలనుకుంటున్నాను. కేసుల పెండింగ్ తర్వాత రెండో ప్రాధాన్యత అంశం మధ్యవర్తిత్వం. ఇది వివాద పరిష్కారం కోసం సులభమైన మార్గాలలో ఒకటి. వివాదాలను పరిష్కరించడంలో గేమ్ ఛేంజర్ కావొచ్చు" అని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.న్యాయవాదులు మొదట హైకోర్టులో పనిచేసి, ఆ తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లడం మంచి పద్ధతి అని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. హైకోర్టులు కూడా రాజ్యాంగ న్యాయస్థానాలేనని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే న్యాయ వ్యవస్థలో ఏఐ వాడకం గురించి జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. ఏఐ వాడకం ఎంత మేర న్యాయ వ్యవస్థలో ప్రవేశపెట్టాలనే దానిపై కొంత భయం, సందేహం ఉందని అన్నారు. న్యాయవాదులు తమ కేసులను న్యాయమూర్తి నిర్ణయించాలని కోరుకుంటున్నారని, వారు సాంప్రదాయ వ్యవస్థను నమ్ముతారని తెలిపారు.అలాగే కొన్ని కేసులకు సంబంధించి సోషల్ మీడియాలో న్యాయమూర్తులను ఆన్‌లైన్ ట్రోలింగ్ చేయడంపైనా జస్టిస్ సూర్యకాంత్ స్పందించారు. "నిజంగా చెప్పాలంటే నేను సోషల్ మీడియాను 'అన్ సోషల్ మీడియా' అని పిలుస్తాను. ఆన్‌లైన్ కామెంట్లకు నేను ఒత్తిడికి గురికాను. హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నా పదవీ కాలంలో అలాంటి వ్యాఖ్యలతో నేనెప్పుడూ బాధపడలేదు. న్యాయమూర్తులు, తీర్పులపై న్యాయమైన విమర్శ ఎల్లప్పుడూ ఆమోదయోగ్యమైనదే. నేను ప్రతిరోజూ 50 నిమిషాల పాటు మార్నింగ్ వాక్ చేస్తాను. వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్న రోజుకు 50 నిమిషాల నుంచి గంటపాటు నడుస్తాను" అని జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు.భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇటీవలే ఉత్తర్వులు జారీ చేశారు. జస్టిస్ సూర్యకాంత్ నవంబరు 24న సీజేఐగా పదవీ ప్రమాణం చేయనున్నారు. 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో ఉండనున్నారు. భారత 50వ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ చంద్రచూడ్ తర్వాత అత్యధిక కాలం సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ ఉండనున్నారు. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా 183 రోజులు ఉండగా, 52వ సీజేఐగా ప్రస్తుతం సేవలందిస్తున్న జస్టిస్ బీఆర్ గవాయ్ 194 రోజుల పదవీ కాలాన్ని నిర్వహించారు. బీఆర్ గవాయ్ నవంబరు 23న పదవీ విరమణ చేస్తారు. ఆయన స్థానంలో 53వ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు.హరియాణాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న మధ్యతరగతి కుటుంబంలో జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. దేశ అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన పలు కీలక తీర్పుల్లో జస్టిస్ సూర్యకాంత్ భాగస్వామిగా ఉన్నారు.

## రాష్ట్రానికి తొలి సైనిక్ స్కూల్ మంజూరు

మొదటిపేజీ తరువాయి..

వర్గాల సమాచారం మేరకు త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.నవంబర్ 24న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూమిపూజ చేయనున్నారు. స్థలం, భవనాల నిర్మాణం, ఇతర నిర్వహణ ఖర్చులన్నీ రాష్ట్ర ప్రభుత్వం భరించవల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం ఇవన్నీ ఉంటేనే కేంద్ర ప్రభుత్వం పీపీపీ విధానంలో మంజూరు చేస్తుందని విద్యాశాఖ వర్గాలు తెలిపారు. ఇప్పటికే దాదాపు 11 ఎకరాలకుపైగా స్థలం సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఏడు ప్రభుత్వ విద్యాసంస్థలను సైనిక్ స్కూళ్లుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ 2 నెలల క్రితం ప్రతిపాదనలు పంపింది. వీటిల్లో రంగారెడ్డి, హనుమకొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల నుంచి 3జిల్లా పరిషత్తు పాఠశాలలు ఉన్నాయి. ఇక వికారాబాద్, సంగారెడ్డి, మేడ్చల్, ములుగు జిల్లాల్లోని 4 జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. వికారాబాద్ జిల్లాలో కొత్తగా (గ్రీన్‌ఫీల్డ్) సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో.. ఆ జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్‌ను సైనిక్ స్కూల్‌గా మార్చే నిర్ణయం లేనట్లే. మిగిలిన ఆరు పాఠశాలల్లో ఎన్ని ఎంపికవుతాయన్నది ఇంకా తెలియరాలేదు. కేంద్రం పరిధిలో పని చేస్తే సైనిక్ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు ఉచిత విద్య అందించడం జరుగుతుంది. కేంద్రం రెండేళ్ల క్రితం పాత విధానాన్ని రద్దు చేసింది. దీని స్థానంలో పీపీపీ విధానాన్ని తీసుకువచ్చింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఏవైనా సైనిక్ స్కూల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం పీపీపీ విధానంలో 102 పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలకు ఫీజులో సగం కేంద్రం చెల్లిస్తుంది. గతంలో కేవలం రెసిడెన్షియల్ విధానం మాత్రమే ఉండేది. ప్రస్తుతం డే స్కాలర్ విధానంలోనూ సైనిక్ స్కూళ్లను నడిపేందుకు అనుమతి ఇచ్చింది. సైనిక్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలంటే అఖిల భారత సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష రాయవల్సి ఉంటుంది. ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తుంది. ఇందులో కనబరచిన ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు.

# ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారాలి



మొదటిపేజీ తరువాయి..

రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. కందుకూరు మండలం బేగర్కంచలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమ స్థలాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అధికారులు చేసిన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొనబోతున్న ఈ సమ్మిట్, తెలంగాణ అభివృద్ధికి కీలక వేదికగా మారనున్నదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు.రోడ్ల నిర్మాణం, బహిరంగ వసతులు, పరిశ్రమల ఏర్పాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రగతి లాంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారుల నుండి నివేదికలను స్వీకరించి వివరణాత్మకంగా వివరాలు తెలుసుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న ఈ భారీ కార్యక్రమం రాష్ట్ర పెట్టుబడి అవకాశాలను మరింతగా పెంచుతుందని, ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం సంకల్పంతో పని చేస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు.సమ్మిట్ కోసం తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుందని, పాస్‌లు లేకుండా సమ్మిట్‌కు ఎవరూ ఎంట్రీ కావడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమ్మిట్‌కు సంబంధం లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో ఎంట్రీ ఇవ్వకూడదన్నారు. అధికారులకు శాఖల వారీగా ఎంట్రీ ఉంటుందన్నారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు తానే స్వయంగా పరిశీలిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు పోలీస్‌లు కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, సమ్మిట్‌కు వచ్చే వారి వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది రావొద్దని స్పష్టం చేశారు. బందోబస్తుకు వచ్చే పోలీస్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సమ్మిట్‌కు హాజరయ్యే మీడియాకు తగిన ఏర్పాట్లు చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 'ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో' భాగంగా వచ్చే నెల (డిసెంబర్) 8, 9 తేదీల్లో హైదరాబాద్ నగరంలో ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్వహించాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. ఇక్కడ ప్రభుత్వ స్టాళ్లు, పలు ప్రైవేటు కంపెనీల స్టాళ్లు కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. 2035 నాటికి తెలంగాణ రాష్ట్రం ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి అభిప్రాయాలు, సూచనలు, సలహాలను స్వీకరిస్తారు. డిసెంబర్ 8వ తేదీన స్థానిక, జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో సమావేశాలు, చర్చలు ఉంటాయి. 9వ తేదీన తెలంగాణ రైజింగ్ దార్శనిక పత్రాన్ని విడుదల చేయనున్నారు.




# ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఉపేక్షించం

మొదటిపేజీ తరువాయి..

-స్థాయి సమావేశాన్ని సంస్థాగతీకరించాలని మోదీ ప్రతిపాదించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సమన్వయంతో ముందుకు సాగాలని, ఈ అంశంలో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదని చెప్పారు. మానవ కేంద్రీకృత అభివృద్ధిలో సాంకేతికతకు కీలక పాత్ర ఉందని ప్రధాని అన్నారు. మూడు దేశాల మధ్య యూపీఐ, కొవిన్ వంటి సాంకేతిక చొరవలను పంచుకోవడానికి వీలుగా ఐబీఎస్ఏ డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రధాని ప్రతిపాదించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ దుర్వినియోగం కాకుండా అరికట్టేందుకు ప్రపంచ దేశాలన్నీ ఒప్పందానికి ముందుకు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇలాంటి కీలకమైన సాంకేతికతను ఆర్థికంగా కాకుండా మానవ కేంద్రీకృతంగా తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు. జీ20 శిఖరాగ్ర సమావేశంలో మూడో సెషన్‌లో మాట్లాడిన మోదీ, ఈ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ అప్లికేషన్లు జాతీయంగా కంటే అంతర్జాతీయంగా ఉండాలని సూచించారు. "ప్రపంచ శ్రేయస్సు కోసం ఏఐని ఉపయోగించుకోవాలి. అయితే దీని దుర్వినియోగాన్ని నిరోధించాలని మనమందరం ఒప్పందం చేసుకోవాలి. డీప్‌ఫేక్‌లు, నేరాలుకు ముఖ్యంగా ఉగ్రవాద కార్యకలాపాల్లో ఏఐ వాడకంపై కఠినమైన పరిమితులు విధించాలి. ఇందుకోసం ప్రభావవంతమైన మానవ పర్యవేక్షణ, పారదర్శకతతో భద్రతా చర్యలు చేపట్టాలి. కొన్ని ప్రధాన సూత్రాల ఆధారంగా ఏఐపై ప్రపంచ ఒప్పందం సృష్టించాలి. ఏఐ మానవ సామర్థ్యాలను పెంచాలి. కానీ నిర్ణయం తీసుకునే అంతిమ బాధ్యత ఎల్లప్పుడూ మానవులతోనే ఉంటుంది." అని మోదీ అన్నారు. అంతకుముందు జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసాతో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆహార భద్రత, ఏఐ వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ఇరు దేశాధినేతలు చర్చించారు. మోదీ-రామఫోసా మధ్య ఫలప్రదమైన సమావేశం జరిగిందని భారత్ విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. నూతన సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాలు పెంచేందుకు ఇరు దేశాధినేతల మధ్య చర్చ జరిగినట్లు భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. దక్షిణాఫ్రికాలో భారత్ కంపెనీల కార్యకలాపాలు పెరుగుతుండటాన్ని ఇరువురు నాయకులు స్వాగతించారని చెప్పారు. స్టార్టప్ రంగంలో పెట్టుబడులను సులభతరం చేసేందుకు ఇరు దేశాధినేతలు ఓ అంగీకారానికి వచ్చారని స్పష్టం చేశారు. ఈ ఏడాది జీ20 సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధాని మోదీ దక్షిణాఫ్రికా అధ్యక్షుడికి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు. అటు రామఫోసాతో అద్భుతమైన సమావేశం జరిగిందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. మొదట బ్రిటన్ ప్రధాని కియర్ స్టార్మర్‌తో మోదీ సమావేశమయ్యారు. ఏడాదిలో భారత్- యూకే భాగస్వామ్యానికి కొత్త ఉత్సాహం చేరిందని, బహుళ రంగాల్లో కలిసి ముందుకు సాగాలని మోదీ పేర్కొన్నారు. జొహాన్నెస్‌బర్గ్‌లో స్టార్మర్‌తో జరిగిన భేటీ అద్భుతమంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. తర్వాత మలేసియా ప్రధాని అన్వార్ ఇబ్రాహీంను కలిశారు. రెండు దేశాలు ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నాయని మోదీ తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలపై చర్చలు జరిగాయి.ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్‌తో మోదీ సమావేశం కూడా ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది. పలు అంతర్జాతీయ అంశాలపై ఇద్దరూ చర్చించినట్టు మోదీ తెలిపారు. భారత్- ఫ్రాన్స్ సంబంధాలు ప్రపంచానికి మేలు చేకూర్చే శక్తిగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్‌తో ఇది ఈ ఏడాది రెండో భేటీ. స్పెషల్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ కింద రెండు దేశాలు ద్వైపాక్షిక సంబంధాలు నిర్మిస్తున్నట్లు మోదీ తెలిపారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్టార్టప్ ఎకోసిస్టమ్, పెట్టుబడుల రంగాలలో అనుసంధానాన్ని మరింత పెంచాలని నిర్ణయించారు.బ్రెజిల్ అధ్యక్షుడు లులా దసల్వాతో సమావేశంలో వాణిజ్య, సాంస్కృతిక మార్పిడులు ప్రధానాంశాలుగా నిలిచాయి. ప్రజల సౌభాగ్యాన్ని పెంపొందించే దిశగా భారత్%-%బ్రెజిల్ కలిసి పని చేస్తాయని మోదీ వ్యాఖ్యానించారు. జీ 20 సదస్సుకు ముందుగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్‌తో కూడా మోదీ చర్చించారు. వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన, గ్లోబల్ సవాళ్లపై సహకారం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో మోదీ సవినయంగా మాట్లాడుతూ ద్వైపాక్షిక సహకారం మరింత బలోపేతమవుతోందని పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొనడానికి ముందు మోదీ, మెలోని ఎదురుపడడంతో వారు చిరునవ్వులు చిందిస్తూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మెలోడీ (చ%వీవశ్రీశీఎఱ%) హ్యాష్ ట్యాగ్‌తో చక్కర్లు కొడుతున్నాయి.ఇక అంగోలా అధ్యక్షుడు లోరెన్‌సోతో భేటీలో వ్యాపార, సాంస్కృతిక సంబంధాలను విస్తరించేందుకు భారత్ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్, వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్, జర్మనీ చాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్, ఈథియోపియా ప్రధాని అబీ అహ్మద్‌తో కూడా మోదీ వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. ప్రతీ దేశంతోనూ టెక్నాలజీ, పెట్టుబడులు, కౌశల్ అభివృద్ధి, వ్యాపార అనుసంధానాలపై చర్చలు జరిగాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ డైరెక్టర్ జనరల్ ఎన్‌గోజి ఓకొంజో%-%ఇవియాలా, ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రస్‌ను కూడా మోదీ కలిశారు. గ్లోబల్ హెల్త్, వాణిజ్య సవాళ్లు, అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలపై చర్చించారు. సదస్సు ప్రారంభానికి ముందుగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామాఫోసా ఇచ్చిన ఆతిథ్యానికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. జీ 20 గ్రూప్ ఫోటోను పంచుకుంటూ "ప్రపంచ ప్రగతి, శాంతి, సౌభ్రాతృత్వం కోసం కలిసి పనిచేస్తాం" అని ఆయన సందేశం ఇచ్చారు.



## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఉత్కంఠ

మొదటిపేజీ తరువాయి..

మరికొంత గడువు కావాలని కోరారు. ఈ మేరకు ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగేందర్, ఎన్నికల్లో తమ పార్టీ తరపున గెలిచి, కాంగ్రెస్‌లో చేరారంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ మేరకు స్పీకర్ ఆయనకు నోటీసులు జారీ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి, 2024లో కాంగ్రెస్‌లోకి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. వీరిలో 8 మంది ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, కృష్ణ మోహన్ రెడ్డి, జి. మహిపాల్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకటరావుల పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే ఇరుపక్షాల వాదనలు విని తీర్పును రిజర్వ్‌లో పెట్టారు. తాజాగా దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు నవంబర్ 20న స్పీకర్ మూడోసారి నోటీసులు జారీ చేసి, నవంబర్ 23లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. అయితే, కడియం శ్రీహరి తర్వాత ఇప్పుడు దానం నాగేందర్ కూడా గడువు కోరారు. తాము పార్టీ మారలేదని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశామని ఈ ఎమ్మెల్యేలు వాదిస్తున్నారు. కానీ, నాగేందర్ కాంగ్రెస్ టికెట్‌పై సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేసిన విషయాన్ని, తన కుమార్తె కావ్య తరపున కడియం శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేసిన విషయాన్ని బీఆర్ఎస్ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లింది.


## టిమ్స్‌పై సర్కారుది నేరపూరిత నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రీ.. దీనికి మీ సమాధానం ఏమిటి?' అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో గప్పాలు కొట్టడం తప్ప, టిమ్స్ దవాఖానలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మీరు చేస్తున్న కృషి శూన్యం అని ఆదివారం ఎక్స్ వేదికగా విమర్శించారు. టిమ్స్ దవాఖానల విషయం లో రెండేండ్లుగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. డెట్లు, డెడ్‌లైన్లు మార్చడం తప్ప ముఖ్యమంత్రి చేస్తున్నదేమీలేదని దుయ్యబట్టారు. ప్రభు త్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ, ప్రజలకు వైద్యసేవలు అందించే వైద్యశాలలపై లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. నత్తనడకన సా గుతున్న సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్ దవాఖానల నిర్మాణ పనుల నిర్వహణలో సర్కారు తీరు చూస్తుంటే నత్త కూడా ఆత్మహత్య చేసుకుంటుందేమోనని ఎద్దేవా చేశారు.అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు పై సీఎం రేవంత్, మంత్రుల మాటలు కోటలు దా టుతున్నాయని, కానీ కాలు మాత్రం గడపదాటంలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఇందుకు నిర్మాణంలో ఉన్న టిమ్స్ వైద్యశాలలే నిదర్శమని ఎత్తిచూపారు. టిమ్స్‌లను పూర్తిచేయకుండా, పేదల కు అందించడంలో విఫలమైన రేవంత్ ప్రభుత్వం నేరపూరిత నిర్లక్ష్యం చూపుతున్నదని దుయ్యబట్టా రు. 'కరోనా తర్వాత అప్పటి సీఎం కేసీఆర్ వందేండ్ల ముందుచూపుతో హైదరాబాద్ నలుదిక్కులా టిమ్స్ దవాఖానలకు రూపకల్పన చేశారని, ఏప్రిల్ 26, 2022న ఒకేరోజు మూడు ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ దవాఖానలకు శంకుస్థాపనచేసి రికార్డు సృష్టించారని గుర్తుచేశారు.

## ఫారెస్ట్ భూమి చదును.. వడ్లు ఆరబోసిన రైతులకి నోటీసులు..

మల్లాపూర్ నవంబర్ 23,ప్రజాజ్యోతి: మల్లాపూర్ మండల కేంద్రంలో వడ్లు,మక్కలు రోడ్లపై ఆరబెట్టడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక నాయకులు ప్రత్యామ్నాయ మార్గం చూపేందుకు ముందుకొచ్చారు.దుబ్బగట్టు పరిసరాల్లోని రిజర్వ్ ఫారెస్ట్ భూమిని చదును చేయడంతో రైతులు అక్కడే వడ్లు ఆరబోసారు. అయితే ఈ విషయం ఫారెస్ట్ శాఖ దృష్టికి వెళ్లడంతో రిజర్వ్ ఫారెస్ట్ హద్దులో ఎలాంటి సాగు పనులు,వడ్లు ఆరబెట్టే కార్యకలాపాలు చేయరాదన్న నిబంధనలు ఉల్లంఘించారన్న కారణంతో ముగ్గురు రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. మూడు రోజులలోగా వడ్లను తొలగించాలని, లేదంటే తదుపరి చర్యలు ఉంటాయని హెచ్చరించినట్టు తెలిసింది.ఈ పరిణామంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.చదును చేసిన ఫారెస్ట్ ప్రాంతంలో మిగతా రైతులు కూడా వడ్లు ఆరబెట్టుకోవాలా? లేక పూర్తిగా ఆపేయాలా? అన్న విషయంలో మండల నాయకులు ఏకాభిప్రాయానికి వస్తారో లేదో అనే విధానం తీసుకునే నిర్ణయం పై రైతుల ఆసక్తి నిలిచింది. ఈ విషయమై రైతులకు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి స్థలాన్ని ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు విఫలమైనట్లుగానే తెలుస్తుంది.నిర్వాహకుల నిర్లక్ష్యానికి ఆదివారం రైతులకి నోటీసులు వచ్చాయాని మండలంలో చర్చనీయాంశంగా మారింది



## అంతర్జాతీయ విమానానికి బాంబు బెదిరింపు

### శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో హై అలర్ట్

బ్రహెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఒక అంతర్జాతీయ విమానానికి బాంబు బెదిరింపు రావడం కలకలం రేపింది. అధికారుల సమాచారం ప్రకారం, గల్ఫ్ ఎయిర్ ఫ్లైట్, బ్రహెయిన్ నుండి హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం (రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం)కి బయలుదేరింది. కానీ భద్రతా కారణాల దృష్ట్యా ముంబై నగరానికి విమానాన్ని డైవర్ట్ చేశారు.. మంగళవారం తెల్లవారుజామున విమానంలో బాంబు ఉన్నట్లు అధికారులకు సమాచారం అందింది. బెదిరింపు కాల్ రాగానే భద్రతా సంస్థలు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్వెం టనే అప్రమత్తమయ్యాయి. ముందు జాగ్రత్త చర్యగా హైదరాబాద్‌కు బదులుగా సమీపంలోని ముంబై విమానాశ్రయంలో ల్యాండింగ్ చేయాలని పైలట్‌ను అధికారులు ఆదేశించారు. విమానం తెల్లవారుజామున 4:20 గంటలకు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయినట్లు సమాచారం. ల్యాండింగ్ అయిన వెంటనే, విమానాన్ని విమానాశ్రయంలో ఒక ప్రత్యేక ప్రదేశానికి తరలించారు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ , బాంబు నిర్వీర్యం చేసే టీం విమానంలో విస్తృతంగా తనిఖీలు ప్రారంభించారు. ప్రయాణికులందరినీ, సిబ్బందిని సురక్షితంగా కిందకు దించారు. మీడియా నివేదికల ప్రకారం, విమానం లోపల, లగేజీ హోల్డ్‌లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. భద్రతా ప్రోటోకాల్ ప్రకారం ప్రయాణికుల సామాగ్రిని కూడా మళ్లీ స్క్రీనింగ్ చేశారు. ఈ బాంబు బెదిరింపు ప్రభావం శంషాబాద్ విమానాశ్రయంలో కూడా కనిపించింది. విమానం డైవర్ట్ చేశారని వార్త రాగానే, విమానాశ్రయంలో హై అలర్ట్ ప్రకటించారు. అక్కడ తమ బంధువుల కోసం ఎదురు చూస్తున్న ప్రజలు, ఇతర ప్రయాణికులలో ఆందోళన, గందరగోళం నెలకొంది.తాజా సమాచారం ప్రకారం భద్రతా సంస్థలు దర్యాప్తు ముమ్మరం చేశాయి. విమానానికి బెదిరింపు కేవలం వదంతులా లేదా నిజంగానే ఏమైనా పేలుడు పదార్థాలు ఉన్నాయా అని నిర్ధారించడానికి ప్రయత్నిస్తున్నారు. గల్ఫ్ ఎయిర్ లేదా పౌర విమానయాన అధికారుల నుంచి దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అటు ఎయిర్ లైన్స్, ఇటు సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తం అయ్యారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967